RNI No : TELTEL/2022/85167

# పద్మక్రాంతి

(వాస్తవాలు వెలుగులోకి)

తెలుగు దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 224 రంగారెడ్డి ఎడిటర్ : గంజి వెంకటేశ్ మంగళవారం, ఆగష్టు 05, 2025 పేజీలు : 8 వెల: 3

Volume: 03 Issue :224 Rangareddy Editor: Ganji Venkatesh Tuesday, August 05, 2025 Pages:8 Price: 3/-

## మరోమారు ఎర్రవల్లిలో చండీయాగం

- పూజాకార్యక్రమాలు చేపట్టినట్లు సమాచారం

గజ్వేల్,ఆగస్ట్4(పద్మక్రాంతి):

ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో చండీ యాగం రేపటి నుంచి ప్రారంభం కానుందని ప్రచారం సాగుతోంది. ఈ యాగాన్ని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్వయంగా నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. యాగం కోసం సోబవారం ప్రత్యేక పూజలు నిర్వహించారని చెబుతున్నారు. ఈ పూజా కార్యక్రమంలో కేసీఆర్‌తో పాటు– కేటీఆర్, హరీష్ రావు, జగదీశ్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ చండీ యాగం మూడు రోజుల పాటు– కొనసాగనుంది. మంగళవారం నుంచి అధికారికంగా యాగం ప్రారంభమవుతుందని అంటున్నారు. ఒకవైపు యాగం ఏర్పాట్లు– జరుగుతుండగానే, ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్ ముఖ్య నాయకులతో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో కేటీఆర్, హరీష్ రావు, జగదీష్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపైనే ప్రధానంగా చర్చలు జరిగినట్లు సమాచారం. యాగంతో పాటు రాజకీయపరమైన కీలక చర్చలు కూడా ఫామ్‌హౌస్‌లో కొనసాగాయిన, ప్రధానంగా కాళేశ్వరంపై అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారని తెలుస్తోంది.

## మరోమారు భారత్‌పై ట్రంప్ అక్కసు

- మరిన్ని సుంకాలు విధిస్తానని హెచ్చరిక

వాషింగ్టన్,ఆగస్ట్4(పద్మక్రాంతి):



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై మరోసారి తన ఆక్రోశాన్ని వెళ్లగక్కారు. ఇటీవల భారత్‌పై 25 శాతం ప్రతీకార సుంకం విధిస్తున్నట్లు– ప్రకటించిన ట్రంప్.. తాజాగా మరిన్ని సుంకాలు విధిస్తానని హెచ్చరించారు. ఇప్పటికే భారత్‌పై విధించిన 25 శాతం ప్రతీకార సుంకాలు ఆగస్టు 1 నుంచి అమల్లోకి

3 లో

## జార్ఖండ్ మాజీ సిఎం శిబూ సోరెన్ కన్నుమూత

- ఎక్స్ వేదికగా వెల్లడించిన జార్ఖండ్ సిఎం హేమంత్
- సంతాపం ప్రకటించిన రాష్ట్రపతి ముర్ము,ప్రధాని మోడీ

రాంచి,ఆగస్ట్4(పద్మక్రాంతి):



3 లో

# లైఫ్ సైన్సెస్ కేపిటల్‌గా హైదరాబాద్






- హైదరాబాద్ నుంచే 40 శాతం ఫార్మా ఉత్పత్తులు
- 047 నాటికి 3 ట్రిలియన్ల ఎకానమీగా తెలంగాణ
- లిల్లీ ఫార్మా కంపెనీ ప్రారంభోత్సవంలో సిఎం రేవంత్

హైదరాబాద్ ,ఆగస్ట్4(పద్మక్రాంతి):

లైఫ్ సైన్సెస్ కేపిటల్‌గా హైదరాబాద్ కు గుర్తింపు లభించిందని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ లో ఫార్మా కంపెనీలకు జినోమ్ వ్యాలీ ప్రత్యేకమైనది అన్నారు. అమెరికాకు చెందిన ఫార్మా కంపెనీని, గచ్చిబౌలిలో ప్రముఖ లిల్లీ ఫార్మా కంపెనీని సిఎం ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా రేవంత్ మీడియాతో మాట్లాడుతూ..2047 నాటికి 3 ట్రిలియన్ల ఎకానమీగా తెలంగాణ ఉంటుందని తెలియజేశారు. దేశ ఆర్థిక వ్యవస్థలో 10 శాతం తెలంగాణ నుంచే అందిస్తామని, హైదరాబాద్ నుంచే 40 శాతం ఫార్మా ఉత్పత్తులు, అత్యధిక వ్యాక్సిన్లు తయారవుతున్నాయని అన్నారు. పరిశ్రమలకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని, అభివృద్ధి, ఆవిష్కరణలకు అనువైన వాతావరణం కల్పిస్తామని చెప్పారు. హైదరాబాద్‌ను భవిష్యత్ గ్లోబల్ హెల్త్ కేర్ హబ్ గా మారుస్తామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

3 లో




## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనే లక్ష్యం

- ఇందిరాపార్క్ వద్ద ఎమ్మెల్సీ కవిత దీక్ష
- కోర్టు అనుమతి నిరాకరణతో విరమణ

హైదరాబాద్,ఆగస్ట్4(పద్మక్రాంతి):



ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా చేపట్టిన 72 గంటల నిరాహార దీక్షను విరమిస్తున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సోమవారం హైదరాబాద్‌లో ప్రకటించారు. ఈ నిరాహార దీక్షకు కోర్టు అనుమతి నిరాకరించిందని చెప్పారు. దీంతో తాను చేపట్టిన ఈ దీక్షను విరమిస–్తున్నట్లు– తెలిపారు. కోర్టులను ధిక్కరించే పరిస్థితి లేదని పేర్కొన్నారు. కోర్టుల పట్ల తనకు గౌరవం ఉందన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం తప్పులు ఎత్తి చూపుతూ.. బీసీల తరఫున పోరాటం చేస్తున్నామని చెప్పారు. మేము ఒక్క అడుగు వెనక్కి వేస్తే.. 10 అడుగులు ముందుకు వేస్తామని కవిత

మిగతా 3 లో

## కాళేశ్వరం కోసం అధిక వడ్డీలతో రూ.84వేల కోట్ల అప్పు

- తుమ్మిడిహట్టి నుంచిమేడిగడ్డకు మార్పు
- రాజకీయాలకు తావు లేకుండా విచారణ
- జలవనరుల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్,ఆగస్ట్4(పద్మక్రాంతి):




కాళేశ్వరం ప్రాజెక్టు కోసం గత పాలకులు అధిక వడ్డీలతో రూ.84వేల కోట్ల అప్పు తెచ్చారని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. క్యాబినెట్ భేటీ– అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి, ఇతర మంత్రులతో కలిసి మీడియాతో ఆయన మాట్లాడారు. రూ.38వేల కోట్లతో తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు చేపట్టాల్సి ఉండగా.. మేడిగడ్డకు మార్చారని చెప్పారు. భారీగా తెచ్చిన అప్పులతో చేపట్టిన కాళేశ్వరం.. భారత రాష్ట్ర సమితి హయాంలోనే కూలిపోయిందన్నారు. మేడిగడ్డ బ్యారేజ్‌పై న్యాయ విచారణ చేయిస్తామని గతంలోనే హామీ ఇచ్చాం. అధికారంలోకి వచ్చాక జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో న్యాయ విచారణ చేపట్టాం. రాజకీయ అంశాలు జోడించకుండా విచారణ జరపాలని కోరాం. 660 పేజీలతో నివేదికను కమిషన్ నీటిపారుదల శాఖకు ఇచ్చింది. నివేదికను ముగ్గురు అధికారుల కమిటీ– 25 పేజీలతో సంక్షిప్తం చేసింది. 2016లో మేడిగడ్డ ప్రాజెక్టు అగ్రిమెంట్ జరిగింది. 2019లో కాళేశ్వరం ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. 2023లో మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోయింది. బ్యారేజ్ కుంగుబాటు–పై ఎన్‌డీఎస్‌ఏ (నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ–) నివేదిక ఇచ్చింది. మేడిగడ్డ నిర్మాణంలో ఎ÷–లానింగ్, డిజైన్‌లో లోపాలున్నాయని తేలింది.

మిగతా 3 లో



## కాళేశ్వరం కాంగ్రెస్ కమిషన్

- కొందరిని అరెస్ట్ చేసిన భయపడేది లేదు
- కాంగ్రెస్ దుష్ప్రచార్ని ఎండగట్టాలి
- పార్టీ శ్రేణులకు కెసిఆర్ పిలుపు

గజ్వేల్,ఆగస్ట్4(పద్మక్రాంతి):

కొంత మంది బీఆర్ఎస్ నేతలను అరెస్ట్ చేయవచ్చు.. భయపడ వద్దని వారికి బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పనికిరాదన్నవాడు అజ్ఞాని అని ఆయన అభివర్ణించారు. కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని బీఆర్ఎస్ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని సూచించారు. కాళేశ్వరంపై కేబినెట్‌లో ఏం నిర్ణయం తీసుకుంటారో వేచి చూద్దామని పార్టీ నేతలతో మాజీ సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరుగుతున్న కేబినెట్ సమావేశంలో భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కమిషన్ నివేదికను పవర్ పాయింట్ ద్వారా ప్రజెంటేషన్ చేశారు. అదే సమయంలో ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్‌లో పార్టీ ముఖ్య నేతలతో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. అది కాళేశ్వరం కమిషన్ కాదు.. కాంగ్రెస్ కమిషన్ అని వ్యాఖ్యానించారు. కాళేశ్వరం

మిగతా 3 లో

# కాళేశ్వరం కమిషన్‌కు కేబినేట్ ఆమోదం

అన్ని రాజకీయ పార్టీలు తమ అభిప్రాయాలను తీసుకుంటాం

లక్షకోట్ల ప్రాజెక్టు కుంగిపోవడం బాధాకరం

అసెంబ్లీలో చర్చకు పెడతామని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటన



హైదరాబాద్,ఆగస్ట్4(పద్మక్రాంతి):

కాళేశ్వరం కమిషన్ ఛైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ సమర్పించిన నివేదిక కు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. దీనిని అసెంబ్లీలో పెడతామని అన్నారు. విచారణకు సంబంధించిన వివరాలను కమిషన్ విశ్లేషణాత్మకంగా నివేదికలో పొందుపరిచిందని చెప్పారు. క్యాబినెట్ భేటీ అనంతరం మంత్రులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో సీఎం మాట్లాడారు. కాళేశ్వరం కమిషన్ నివేదికను త్వరలో అసెంబ్లీలో ప్రవేశపెడతామని రేవంత్‌రెడ్డి ప్రకటించారు. దీనిపై అన్ని రాజకీయ పార్టీలు తమ అభిప్రాయాలను చెప్పేందుకు అవకాశం ఇవ్వాలని నిర్ణయించినట్లు– తెలిపారు. అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్నాక భవిష్యత్తు కార్యాచరణతో పాటు– కమిషన్ సూచనలను అమలు చేసేందుకు ముందుకెళ్తామని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. ఎవరిపైనా కక్ష సాధింపులు, వ్యక్తిగత ద్వేషం తమ ఉద్దేశం కాదనే అన్ని వివరాలనూ మీడియా ముందు ఉంచామని తెలిపారు. జలవనరుల కోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో దాదాపు రూ.లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం మేడిగడ్డ కుంగిపోయే ప్రమాదంలో పడింది. అందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రజాధనం దుర్వినియోగాన్ని దృష్టిలో పెట్టు–కొని న్యాయ విచారణ కోసం జస్టిస్ పీసీ ఘోష్‌ను నియమించాం. ఘోష్ కమిషన్ అందరితో మాట్లాడి ప్రభుత్వానికి నివేదికను సమర్పించింది.

మిగతా 3 లో



## కేవలం బిసిలకే 42శాతం రిజర్వేషన్లు

- 10శాతం ముస్లిం రిజర్వేషన్లను అంగీకరించం
- తెలంగాణ బిజెపి అధ్యక్షుడు రామచందర్‌రావు

హైదరాబాద్,ఆగస్ట్4(పద్మక్రాంతి):

కేవలం బీసీలకే 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామంటే భాజపా పూర్తి మద్దతిస్తుందని తెలంగాణ బిజెపి అధ్యక్షుడు రామచందర్‌రావు తెలిపారు. ఇందులో ముస్లిం రిజర్వేషన్లను అంగీకరించబోమని అన్నారు. సోమవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. దిల్లీలో కాంగ్రెస్ ధర్నాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో చేసినట్లే దిల్లీకి వెళ్లి నాటకాలు చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ రిజర్వేషన్లు ఇవ్వడం ఇష్టం లేదు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు పెట్టినప్పుడు ముస్లింలకు 10శాతం ఇస్తామని చెప్పలేదు. బీసీలకే 42 శాతం అమలు చేస్తామంటే పూర్తి మద్దతిస్తాం. ముస్లింలకు 10 శాతం ఇస్తే.. 10 శాతం

మిగతా 3 లో

## బిఆర్ఎస్‌కు గువ్వల బాలరాజు రాజీనామా

మహబూబ్‌నగర్,ఆగస్ట్4(పద్మక్రాంతి):

భారత్ రాష్ట్ర సమితి పార్టీకి పెద్ద షాక్‌గా మాజీ ఎమ్మెల్యే, నాగర్‌కర్నూల్ జిల్లా పార్టీ అధ్యక్షుడు డా. గువ్వల బాలరాజు రాజీనామా చేశారు. సోమవారం తన పదవులు, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు– ప్రకటించారు. ఈ నిర్ణయం సులభం కాదని, ముఖ్యంగా ఐక్యత అవ–సరమైన ఈ సమయంలో బాధతో తీసుకున్న నిర్ణయమని ఆయన



3 లో

# నల్లగొండలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం



- ఇందిరాభవన్‌గా నామకరణం
- ఫోన్ చేసి అభినందించిన సిఎం
- జాగృతి కవిత ఎవరో తెలియదు
- కవిత బిసి రిజర్వేషన్ల ధర్నా ఓ జోక్
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వ్యాఖ్య

నల్లగొండ,ఆగస్ట్4(పద్మక్రాంతి):

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఎవరో తనకు తెలియదు అంటూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కవిత బీసీ ధర్నా జోక్ అని ఎద్దేవా చేశారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం కేంద్రంతో కొట్లాడుతాం అని తెలిపారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ఎమ్మెల్సీ కవిత ధర్నాచౌక్ వద్ద 72 గంటల నిరాహార దీక్షను చేపట్టారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే వరకు పోరాటం చేస్తా అని కవిత తెలిపారు. ఈ నేపథ్యంలో మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. నల్లగొండ జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని

మిగతా 3 లో




## జర్నలిజంలో నైపుణ్యాలకే ప్రాధాన్యం

మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి

హైదరాబాద్,ఆగస్ట్4(పద్మక్రాంతి):

నైపుణ్యంతో కూడిన జర్నలిజాన్ని సమాజానికి అందించాలని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం నాడు నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమీ భవనంలో గిరిజన జర్నలిస్టులకు రెండు రోజులపాటు– శిక్షణ తరగతుల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జర్నలిస్టులు వృత్తితోపాటు–తమని తాము తీర్చిదిద్దుకుంటూ జర్నలిజంపట్ల ఆసక్తి కనబరిచేలా వార్తలు రాయాలన్నారు. అందులోభాగంగానే గిరిజన జర్నలిస్టులకు రెండు రోజుల శిక్షణా తరగతులు ఏర్పాటు– చేశామన్నారు. అదే విధంగా విడతల వారీగా ఈ జర్నలిస్టుల శిక్షణా తరగతులు నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

మిగతా 3 లో

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

### చట్టాలు కాలరాచి.. నీతివాక్యాలు మాట్లాడడమా ?

బిఆర్ఎస్ ఎమ్మెల్యేల పార్టీ మారడంపై ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పెద్దగా సంచలనం కలిగించ లేదు. మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని సుప్రీం ధర్మాసనం తీర్పు ఇచ్చినా పెద్దగా చర్చ సాగలేదు. ఎమ్మెల్యేలపై అనర్హతవేటు పడుతుందని బిఆర్ఎస్ ఆశపడింది. కానీ అలా జరగలేదు. అయితే ఈ విషయంలో ఎవరికి వారు తీర్పుపై తమకు అనుకూలంగా భాష్యాలు చెప్పుకున్నారు. నిజానికి చట్టాలను ఉల్లంఘిస్తున్న వారు చట్టాలను అమలు చేయాలని కోరడమే పెద్ద తప్పు. ఎన్నో చట్టాలను చట్టుబండలు చేసిన నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం, ఎమ్మెల్యేల విషయంలో మాత్రమే వారిని అనర్హులను చేయాలని డిమాండ్ చేస్తూ వచ్చింది. ఎందుకంటే వారు అధికారంలో ఉండగా గంపగుత్తగా టిడిపి, సిపిఐ, కాంగ్రెస్ ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకున్న విషయం ప్రజలు మరచిపోలేదు. వారిని ఎలా చేర్చుకున్నా తప్పే. ఎందుకంటే రాజకీయంగా నిజాయితీగా లేరని ఈ విషయం స్పష్టం చేసింది. దీనికి వక్రభాష్యాలు చెప్పడం బిఆర్ఎస్ నేతలు మానుకోవాలి. గొర్రెల స్కామ్‌లో వేయికోట్లు, కాళేశ్వరంలో లక్షకోట్లు, రైతుబంధులో వేలకోట్లు, ఈ ఫార్ములా రేసులో కొన్నికోట్లు ఇలా దోచుకుని చట్టాలను చట్టుబండలు చేసి, ప్రజాధనాన్ని దోచుకున్న వారికి ఫలాన చట్టం అమలు చేయాలని కోరడం లేదా డిమాండ్ చేయడం సరికాదు. అలాంటి అర్హత వారికి ఎప్పటికీ లేదు. అందుకే సుప్రీం తీర్పు వచ్చినా ప్రజల్లో ఎక్కడా పెద్దగా స్పందన కానరావడం లేదు. ఇక సుప్రీం తీర్పు అమలు చేయాలంటే బిఆర్ఎస్ ప్రభుత్వం గురించి ఓ విషయం చెప్పుకోవాలి. హైదరాబాద్‌లో ఉమ్మడి ఎపిలో వైఎస్ సిఎంగా ఉన్న సమయంలో జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇచ్చారు. దీనిపై కోర్టులో నలిగి చివరకు సుప్రీం కోర్టు జర్నలిస్టులకు స్థలం అప్పగించాలని ఆదేశించింది. సుప్రీం చీఫ్ జస్టిస్ ఇచ్చిన ఆదేశాన్ని కూడా ఆనాటి కెసిఆర్ ప్రభుత్వం తుంగలో తొక్కింది. ఆనాడు సుప్రీం తీర్పును పట్టించుకోని, అమలు చేయని పాలకులు బిఆర్ఎస్ నేతలు. తీర్పులను పట్టించుకోని వీరు పాలనకు అనర్హులు. చట్టాలను ఉల్లంఘించడం, వాటిని అమలు చేయకపోవడం, పూర్తిగా అవినీతిలో కూరుకు పోవడం,కుటంబ సభ్యులకే పదవులు కట్టబెట్టుకోవడం వంటి అనేక అరచకాలకు పాల్పడ్డవారు పాలకలుగా అనర్హులు. అలాంటి వారు సుప్రీం తీర్పు అమలుచేయాలని కోరడంలో అర్హత లేదు. ఇకపోతే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత తీవ్రంగా ఉందని బిఆర్ఎస్ ప్రచారం చేసుకుంటోంది. ఈ పరిస్థితుల్లో ఉప ఎన్నికలు వస్తే గెలుపు తమదే అన్న ధీమాతో బిఆర్ఎస్ సుప్రీంకోర్టును ఆశ్రయించి ఉంటుంది. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి సహజంగానే ఉప ఎన్నికలు వస్తే ఇబ్బంది ఉంటుంది. అందుకే ఉప ఎన్నికలు వస్తాయని ప్రచారం చేసుకుంటున్నారు. నిజానికి పార్టీ ఫిరాయిస్తే అనర్హత వేటు పడుతుందన్న భయం లేకపోతే ఎమ్మెల్యేలు గెలిచిన పార్టీలో కాకుండా అధికారంలో ఉన్న పార్టీలో ఉంటారు.బిఆర్ఎస్ నుంచి ఏడాది క్రితమే మరో పదిమంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీతో జట్టు కట్టేవారు. ఇప్పటకే ఓ 20 మంది గోడదూకేవారు.ఈ నేపథ్యంలో ఎన్నికైన సభ్యులు చేజారి పోకుండా కాపాడు కోవడంతో పాటు, పార్టీకి ఉజ్వల భవిష్యత్తు ఉందని పార్టీ శ్రేణుల్లో నమ్మకం కల్పించేం దుకు బీఆర్ఎస్ నానా తంటాలు పడుతోంది. అందుకే ఉప ఎన్నికలు రావాలని కోరుకుంటోంది. ఈ కారణంగానే మూడు నెలల తర్వాత ఉప ఎన్నికలు రావడం ఖాయమని ఆ పార్టీ ప్రచారం చేసుకుంటోంది. నిజానికి ఒకప్పుడు చట్ట సభల స్పీకర్లు పార్టీలకు అతీతంగా, న్యాయబద్ధంగా నడుచుకొనేవారు. వారి నిర్ణయాలు పార్టీలకు అతీతంగా చట్టబద్దంగా ఉండేవి. కాలక్రమంలో స్పీకర్లు చట్టసభల్లో తాము ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీల ప్రయోజనాలకు అనుగుణంగా స్పీకర్లు నిర్ణయాలు తీసుకోవడం మొదలుపెట్టారు. గత బిఆర్ఎప్ ప్రభుత్వ హయాంలో నాటి స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి ఇలాగే వ్యవహరించారు. పార్టీ ఆదేశాల మేరకు నడుచుకున్నారు. ఆనాడు లేని నిబంధనల గురించి ఇవాల బిఆర్ఎస్ వాదిస్తోంది. నిజానికి సభలో అసలు చర్చకే ప్రాధాన్యం లేకుండా పోయింది. కేవలం ఇప్పుడే మళ్లీ అసెంబ్లీలో చర్చలు సాగుతున్నాయి.

స్పీకర్లు సరైన నిర్ణయం తీసుకోక పోవడం వల్లనే స్పీకర్ల అధికారాల్లో జోక్యం చేసుకొవాలని సుప్రీం గడప తొక్కుతున్నారు. సర్వోన్నత న్యాయస్థానానికి సైతం పరిమితులు ఉన్నందున వివాదాలు సత్వరం పరిస్కారం కావడం లేదు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టు అనర్హత వేటు వేస్తుందని బీఆర్ఎస్ ఆశించింది. అప్పటికే పార్టీ ఫిరాయించిన వారిపై సుప్రీంకోర్టు చర్యలు తీసుకుంటుందని బలంగా చెప్పడం ద్వారా మరికొందరు పార్టీ ఫిరాయించకుండా బీఆర్ఎస్ అడ్డుకోగలిగింది. అయితే సుప్రీంకోర్టు తీర్పు ఆ పార్టీకి ఆశాభంగం కలిగించింది. ఫిరాయింపుల విషయంలో నిర్ణయం తీసుకోవడానికి స్పీకర్‌కు మూడు నెలల గడువు విధించింది. ఈ గడువుకు లోబడి స్పీకర్ నిర్ణయం తీసుకోని పక్షంలో పరిస్థితి మళ్లీ మొదటికి వస్తుంది. ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా ఉండాలన్నా, చట్టసభలు–న్యాయ వ్యవస్థ మధ్య ఘర్షణ తలెత్తరాదన్నా నిర్ణయాలు తీసుకోవడంలో స్పీకర్‌కు పార్లమెంటు గడువు విధించాలని సుప్రీంకోర్టు తన తాజా తీర్పులో పేర్కొంది. స్పీకర్ వద్ద వివాదాలు ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉండడం సరికాదు. ఫిరాయింపుల నిరోధక చట్టం అపహాస్యం కాకుండా సత్వర చర్యలు తీసుకోవాలి. పాలకులుగా ఏ పార్టీ వారు ఉన్నా చట్టాలు సక్రమంగా అమలు కావాలి. అధికార పార్టీ ప్రయోజనాలు కాపాడటానికి స్పీకర్లు ప్రాధాన్యం ఇస్తున్నందున సమస్యలు వస–్తున్నాయి. సకాలంలో నిర్ణయాలు వెలువడటం లేదు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ రాష్ట్ర సమితికి చెందిన కొంత మంది ఎమ్మెల్యేలను నాటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్ రాజశేఖరరెడ్డి కాంగ్రెస్‌లో చేర–్చుకున్నారు. ఇలా చేయడం అనైతికం, అక్రమం అని టీఆర్ఎస్ అధినేతగా ఉన్న కేసీఆర్ ఆక్రోశించారు. ఒక పార్టీ తరఫున గెలిచిన వారిని మరో పార్టీలో ఎలా చేర్చుకుంటారని ప్రశ్నించారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడ్డాక,ముఖ్యమంత్రి అయిన కెసిఆర్ కూడా కాంగ్రెస్–తెలుగుదేశం – కమ్యూనిస్టు పార్టీలకు చెందిన సభ్యులను తమ పార్టీలో కలుపుకొన్నారు. అప్పట్లో శాసనసభలో కేసీఆర్‌కు బొటాబొటి మెజారిటీ మాత్రమే ఉన్నందున భయంతో వీరిని చేర్చుకున్నారు. అయినా ఆనాడు తప్పని వాదించిన కెసిఆర్ తరవాత అదే పద్ధతిలో వెళ్లడం ముమ్మాటికీ తప్పుగానే భావించాలి. రెండోసారి కెసిఆర్ ముఖ్యమంత్రి అయినప్పుడు కూడా సభలో సొంతంగా కావల్సినంత మెజారిటీ ఉన్నా కాంగ్రెస్, తెలుగుదేశం సభ్యులను చేర్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రతిపక్ష హోదా కూడా లభించకుండా చేశారు. నైతిక విలువలకు తిలోదకాలు ఇచ్చిన కేసీఆర్ చర్యను అంతా ఆక్షేపించారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడం ఏమిటన్న ప్రశ్న ఉత్పన్నమైంది. అప్పట్లో తన చర్యను సమర్థించుకున్న బిఆర్ఎస్‌కు ఇవాళ కాంగ్రెస్ చర్యలు వ్యతిరేకించడం సరికాదు. అందువల్ల స్పీకర్లు చట్టబద్దంగా వ్యవహరించాలి. పాలకులు చట్టబద్దంగా నడుచుకోవాలి. అప్పుడే ప్రజాస్వామ్యం బలపడు తుంది.

# గిరిజన హక్కుల కోసం పోరాడిన నేత

- జార్ఖండం ఉద్యమంతో స్వరాష్ట్రం సాధించుకున్ననేత
- ప్రజల్లో చిరస్థాయిగా నిలిచి పోయిన గిరిజన నాయకుడు

రాంచి,ఆగస్ట్4(పద్మక్రాంతి):



శిబూ సోరెన్ ఆదివాసీ నాయకుడిగా, జార్ఖండ్ ముక్తి మోర్చా (ఓఃః) స్థాపకుడిగా చేసిన కృషి రాష్ట్ర రాజకీయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతుంది. సామాన్యుల హక్కులు, ఆదివాసీ సమాజ ఉద్ధరణ కోసం అలుపెరగని పోరాటం చేశారు. రాజకీయ నాయకుడిగానే కాక, సామాజిక సంస్కర్తగా ఆయన జీవితం ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తుంది.శిబూ సోరెన్ 1944 జనవరి 11న జన్మించారు. జార్ఖండ్ రాష్ట్ర ఏర్పాటు– కోసం నడిపిన ఉద్యమంలో కీలకపాత్ర పోషించారు. మూడుసార్లు జార్ఖండ్ ముఖ్యమంత్రిగా (2005లో 10 రోజులు, 2008–2009, 2009–2010) పనిచేశారు. ఆయన దుమ్కా లోక్‌సభ నియోజకవర్గం నుంచి ఏకంగా ఎనిమిది సార్లు ఎంపీగా ఎన్నికయ్యారు. 2004, 2004–2005, 2006లో కేంద్ర బొగ్గు శాఖ మంత్రిగా పనిచేశారు. జెఎంఎ పార్టీ వ్యవస్థాపక సభ్యులలో ఒకరైన శిబు సోరెన్ జనవరి 11, 1944లో జన్మించారు. నెమ్రా గ్రామంలో ఉమ్మడి బీహార్‌లో భాగమైన..ప్రస్తుతం జార్ఖండ్‌లో న్మించారు. ఆయన తండ్రి షోబరన్ సోరెన్. శిబు సో= ఒన్‌కు 15 ఏళ్ల వయసున్నప్పుడు వడ్డీవ్యాపారులు చేసిన దాడిలో తన తండ్రి షోబరన్ మృతి చెందాడు. ఈ ఘటన శిబు సోరెన్‌పై తీవ్ర ప్రభావం పడింది. హజారిబాగ్‌లోని గోలా హైస్కూల్‌లో శిబు సోరెన్ మెట్రిక్యులేషన్ పూర్తిచేశారు. రూపి సోరెన్‌ను జనవరి 1, 1962లో వివాహమాడారు. వీరికి నలుగురు సంతానం. ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె. పెద్ద కుమారుడు దుర్గా సోరెన్ 2009లో మృతి చెందారు. కుమార్తె అంజని జెఎంఎం ఓడిశా యూనిట్‌కు నాయకత్వం వహిస్తుంది. ఆయన చిన్న కుమారుడు బసంత్ సోరెన్ ఎమ్మెల్యేగా ఉన్నారు. ఇక మరో కుమారుడు హేమంత్ సోరెన్ జార్ఖండ్ రాష్ట్రానికి ప్రస్తుతం ముఖ్యమంత్రిగా ఉన్నారు. శిబు సోరెన్ మృతితో గిరిజనుల గొంతు వినిపించే జార్ఖండ్ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు దారితీసిన ఓ రాజకీయ శకం ముగిసింది. శిబు 'డిషోమ్ గురు' (దేశ నాయకుడు) గా విస్తృతంగా ప్రసిద్ధి చెందారు. గిరిజనుల హక్కుల కోసం నిరంతరాయంగా పోరాడిన నేతగా ఆయన గుర్తింపు పొందారు. అలాగే ప్రాంతీయ, జాతీయ రాజకీయాల్లో కూడా కీలక పాత్ర పోషించారు.

1973లో ట్రేడ్ యూనియన్ నాయకుడు ఎ కె రారు, బిహారీ మహతోలతో కలిసి శిబుసోరెన్ జార్ఖండ్ ముక్తి మోర్చా జెఎంఎంను స్థాపించారు. ఆయన నాయకత్వంలో గిరిజన రాష్ట్రం జార్ఖండ్ కోసం జెఎంఎం పార్టీ ప్రధాన శక్తిగా ఎదిగింది. ప్రత్యేక రాష్ట్రం కోసం చోటానాగ్‌పూర్, సంతల్ పరగణ ప్రాంతాలలో ఈ పార్టీ బలమైన మద్దతును కూడగట్టుకుంది. ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడి..వారి కలను సాకారం చేసుకున్నారు. వీరి ఆధ్వర్యంలో దశాబ్దాల తరబడి సాగించిన ఆందోళనల తర్వాత నవంబర్ 15, 2000 సంవత్సరంలో జార్ఖండ్ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడింది. శిబు రాజకీయ జీవితం 1980లోనే మొదలైంది. 1980లో ఏడవ లోక్‌సభ ఎన్నికల్లో దుమ్కా స్థానం నుంచి ఆయన పోటీ– చేసి గెలిచారు. ఈ స్థానం నుంచే ఆయన పలుమార్లు గెలిచారు. ఆయన 2020లో రాజ్యసభకు ఎంపీగా కూడా



పనిచేశారు. అక్టోబర్ 2024లో గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖకు సంబంధించిన కన్సల్టేటివ్ కమిటీ సభ్యుడిగా నియమితులయ్యారు.

శిబుసోరెన్ మూడుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేశారు. అయితే ఎప్పుడూ పూర్తికాలం ఆ బాధ్యతల్లో లేరు. కేవలం కొన్నిరోజులు లేక..కొన్ని నెలలే ఆయన ముఖ్యమంత్రిగా బాధ్యల్లో ఉన్నారు. మార్చి 2–11 2005, ఆగస్టు 27 (2008) – జనవరి 12 (2009) వరకు, డిసెంబర్ 30 (2009) – మే 31 (2010) వరకు ఆయన సిఎంగా ఉన్నారు. యుపిఎ–1 హయాంలో 2004–2006 మధ్య మూడుసార్లు కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖామంత్రిగా పనిచేశారు. ఆయన కేంద్ర మంత్రితవర్గంలో ఉన్న సమయంలో.. చట్టపరమైన ఇబ్బందులను ఎదుర్కొన్నారు. 1975 చిరుదిహ్ ఊచకోత కేసుకు సంబంధించి సోరెన్‌పై 2004లో అరెస్టు వారెంట్ జారీ చేయబడింది. దీంతో అతను కొంతకాలం అజ్ఞాతంలోకి వెళ్లారు. అయితే ఆయన అరెస్టు అయిన తర్వాత కొంతకాలం కస్టడీలో ఉన్నారు. ఆ తర్వాత బెయిల్ పొందిన తర్వాత తిగిరి మంత్రివర్గంలోకి తీసుకున్నారు. మార్చి 2008లో ఆయన ఈ కేసులో నిర్దోషిగా విడుదలయ్యారు. 994లో తన మాజీ కార్యదర్శి శశినాథ్ ఝా కిడ్నాప్ మరియు హత్య కేసులో సోరెన్ నవంబర్ 2006లో దోషిగా నిర్ధారించబడ్డారు. 1993లో పి.వి నరసింహారావు ప్రభుత్వంపై జరిగిన అవిశ్వాస తీర్మానం సందర్భంగా రాజకీయ పలుకుబడి కలిగిన ఝా నోరు మూయించేందుకు అతనిని శిబు సోరెన్ హత్య చేశారని సిబిఐ ఆరోపించింది. అయితే సోరెన్ ఈ కేసులో నిర్దోషిగా విడుదలయ్యాడు. ఏప్రిల్ 2018లో సుప్రీంకోర్టు శిబుసోరెన్‌ను నిర్దోషిగా తేల్చింది.

జూన్ 2007లో సోరెన్‌ను జైలుకు తీసుకెళు తున్నప్పుడు దేవఘర్ సమీపంలో ఆయన



కాన్వాయ్‌పై పేలుడు పదార్థాలు విసిరి హత్యాయత్నం జరిగింది. అయితే ఈ దాడిలో ఆయన తప్పించుకున్నారు. ఆయన రాజకీయ జీవితంలో అస్థిరతలు ఉన్నప్పటకీ జార్ఖండ్‌లో ఆయన ప్రభావం చెక్కుచెదరకుండా ఉంది. ఆయన ఏప్రిల్ 2025వరకు 38 సంవత్సరాలు జెఎంఎం అధ్యక్షుడిగా నాయకత్వం వహించారు. ఆయన కుమారుడు హేమంత్‌సోరెన్ మాజీ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ఉన్న ఆయన ఏప్రిల్‌లో అధ్యక్ష బాధ్యతలు స్వీకరించారు. శిబుసోరెన్ దశాబ్దాల రాజకీయ జీవితం.. జార్ఖండ్ రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలుపుతుంది. గిరిజనుల గుర్తింపు, గౌరవం, స్వయంపాలన కోసం చేసిన ఆయన పోరాటం.. ముందు తరాలకు శాశ్వత వార–సత్వంగా నిలిచిపోతుంది.

# ప్రాంతీయ అస్తిత్వ రాజకీయాలకు,ఫెడరల్ స్ఫూర్తికి లోటు

## తెలంగాణ ఏర్పాటులో ఆయన తోడ్పాటు మరువలేనిది

## శిబూసోరేన్ మృతికి కెసిఆర్ సంతాపం

హైదరాబాద్,ఆగస్ట్4(పద్మక్రాంతి):

జార్ఖండ్ ముక్తి మోర్చా అధినేత, జార్ఖండ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శిబూ సోరెన్ మృతి పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం వ్యక్తంచేశారు. ఆయన మరణం జార్ఖండ్, తెలంగాణ వంటి దేశ ప్రాంతీయ అస్తిత్వ రాజకీయాలకు, జాతీయ ఫెడరల్ స్ఫూర్తికి, ఆదివాసీ సమాజానికి తీరని లోటని అన్నారు. ఈ సందర్భంగా శిబూ సోరెన్‌తో తనకున్న వ్యక్తిగత అనుబంధాన్ని, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి వారందించిన సహకారాన్ని స్మరించుకున్నారు. దేశ ఫెడరల్ స్ఫూర్తిని ప్రతిఫలించే దిశగా, శిబూ సోరెన్ చేపట్టిన జార్ఖండ్ స్వరాష్ట్ర ఏర్పాటు ఉద్యమం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి స్ఫూర్తి నింపిందన్నారు. 2001లో తెలంగాణ రాష్ట్ర



సమితి స్థాపన సమయంలో శిబూ సోరెన్‌ని హైదరాబాద్‌లో జరిగిన తొలి సభకు మొదటి అతిథిగా ఆహ్వానించుకున్నామని గుర్తు చేశారు. నాటి తెలంగాణ ఉద్యమానికి ఆయన తెలిపిన సంపూర్ణ సంఘీభావం మర్చిపోలేనిదని చెప్పారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గుర్తించిన శిబూ సోరెన్, తాను ప్రారంభించిన తెలంగాణ మలిదశ ఉద్యమానికి అండగా నిలిచారని కేసీఆర్ తన కృతజ్ఞతా భావాన్ని వ్యక్తం చేశారు. 2014లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు– సమయంలో కూడా



శిబూ సోరెన్ మద్దతుగా నిలిచారని, జార్ఖండ్, తెలంగాణ ప్రజల ఉద్యమ విజయాలు దేశ ఫెడరల్ స్ఫూర్తికి, ప్రాంతీయ, సామాజిక న్యాయానికి దిక్సూచిగా నిలిచాయని కేసీఆర్ తెలిపారు. శిబూ సోరెన్ నేతృత్వంలోని జేఎంఎం పార్టీ తెలంగాణ ఉద్యమ సమయంలో కేంద్రంలో ఉన్న యూపీఏ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉ ఒడదంతో రాష్ట్ర ఏర్పాటు– కోసం ఒత్తిడి తేవడంలో కీలక పాత్ర పోషించిందని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు–అనంతర కాలంలో 2022లో జార్ఖండ్‌లో శిబూ సోరెన్‌ని కలిసి వారి ఆశీస్సులు తీసుకున్న విషయాన్ని కేసీఆర్ గుర్తు చేసుకున్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. తండ్రిని కోల్పోయి దుఃఖ సంద్రంలో మునిగిన వారి కుమారుడు జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్‌కు, వారి కుటుంబ సభ్యులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# గిరిజన హక్కుల కోసం పోరాడిన యోధుడు



## శిబూసోరెన్ మృతికి కెటిఆర్ సంతాపం

హైదరాబాద్,ఆగస్ట్4(పద్మక్రాంతి):

జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి శిబూ సోరెన్ మృతిపట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మరణం తనకు తీవ్ర బాధను కలిగించింద న్నారు. శిబు సోరెన్ మరణం కేవలం వ్యక్తిగతంగానే కాకుండా.. న్యాయం, గుర్తింపు, అచంచలమైన నిబద్ధత కలిగిన శకానికి ముగింపు. గిరిజన హక్కులు, ప్రాంతీయ స్వయం నిర్ణయాధికారానికి పోరాడిన యోధుడు సోరెన్ అని చెప్పారు. తెలంగాణ ఉద్యమ గందరగోళ పరిస్థితుల్లో సోరెన్ తమకు అండగా నిలిచారని చెప్పారు. కీలకమైన దశలో తమ ఆందోళనలకు సంఘీభావం తెలపడం మాకు అదనపు బలాన్ని ఇచ్చిందన్నారు. సోరెన్ దార్శనికత, విలువలు ఎప్పటికీ నిలిచి ఉంటాయని, ఆయన కుటుంబ సభ్యులకు ఎక్స్ వేదికగా ప్రగాఢ సంతాపం తెలియజేశారు. 'భారత రాజకీయాల్లో ఒక మహోన్నత వ్యక్తి, గిరిజన హక్కులు, ప్రాంతీయ స్వయం నిర్ణయాధికారం కోసం అవిశ్రాంత పోరాట యోధుడు, జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి శిబు సోరెన్ మరణం నాకు తీవ్ర బాధను కలిగించింది. ఆయన మరణం కేవలం వ్యక్తిగత నష్టం కాదు. ఇది న్యాయం, గుర్తింపు, గౌరవం పట్ల అచంచలమైన నిబద్ధతతో ఏర్పడిన ఒక శకానికి ముగింపును సూచిస్తుంది. తెలంగాణ ఉద్యమ గందోరగోళ పరిస్థితుల్లో అరుదైన దృఢ నిశ్చ–యంతో మాకు తోడుగా నిలిచారు. బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్‌తో ఆయన సంఘీభావం, తెలంగాణ ఆందోళనకు నైతిక ప్రోత్సాహం కీలకమైన సమయంలో మాకు బలాన్ని ఇచ్చాయి. జార్ఖండ్ కోసం ఇదే మార్గంలో నడిచినందున ఆయన తెలంగాణ ఆత్మను అర్థం చేసుకున్నారు. తెలంగాణ ప్రజలు, బీఆర్ఎస్ కుటుంబం తరపున హేమంత్ సోరెన్, వారి కుటుంబ సభ్యులకు నా హృదయపూర్వక సంతాపాన్ని తెలియజేస్తున్నాను. శిబు దార్శనికత, విలువలు మన సమిష్టి మనస్సాక్షిలో ఎప్పటికీ నిలిచి ఉంటాయి' అని కేటీఆర్ ట్వీట్ చేశారు.



RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి)
తెలుగు దినపత్రిక

# నల్లగొండలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం

మొదటి పేజీ తరువాయి





మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రారంభించారు. మినిస్టర్ క్యాంప్ ఆఫీస్‌కు ఇందిరా భవన్‌గా నామకరణం చేశారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడారు. 'క్యాంప్ ఆఫీస్‌కు ఇందిరా భవన్‌గా నామకరణం చేశాం. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభం కాకపోవడంతో మొదటి ఏడాది నేను బాధపడ్డాను. ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరుగుతుంటే ఆనందంగా ఉంది. కాంగ్రెస్ పార్టీలో అందరూ సమానమే. నల్లగొండ జిల్లాలోని అన్ని సాగునీటి ప్రాజెక్ట్ లను ఏడాదిలో పూర్తి చేస్తాం' అని మంత్రి చెప్పారు.

కేబినెట్‌లో జరగబోయే చర్చపై నేను ముందుగా మాట్లాడను. కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ నిందితులు జైలుకు వెళ్తారు. నా ఫోన్ ట్యాప్ కాలేదు. ఏపి తలపెట్టిన బనకచర్ల కట్టనివ్వం. కాళేశ్వరం నివేదికపై కేబినెట్‌లో సమగ్రంగా చర్చిస్తాం. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి జరిగిందని అందరికీ తెలుసు, ఇప్పటికే కొందరిపై చర్యలు తీసుకున్నాం. కవిత ఎవరో నాకు తెలియదు. కవిత బీసీ ధర్నా జోక్. బీసీ రిజర్వేషన్ల కోసం కేంద్రంతో కొట్లాడుతాం. ఆర్డినెన్సును సాధిస్తాం. నారా లోకేష్‌కు రాజకీయ అవగాహన లేదు. భనకచర్లపై అవసరమైతే కేంద్రంపై కొట్లాడుతాం. బనకచర్ల నిర్మాణాన్ని అడ్డుకుంటాం' అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నేడు నల్లగొండ జిల్లాలో పర్యటిస్తున్న సందర్భంగా జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని మంత్రి ప్రారంభించారు. మినిస్టర్ క్యాంప్ ఆఫీస్‌కు ఇందిరా భవన్‌గా నామకరణం చేశారు. ఆపై యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మంత్రి కోమటిరెడ్డికి ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సదుపాయాలను, భూమి పూజకు సంబంధించిన వివరాలను సీఎంకు మంత్రి వివరించారు. స్కూల్ నిర్మాణ పనులకు భూమి పూజ, క్యాంపు కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమాలకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కందూరు జైవీర్ రెడ్డి హాజరయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి మంత్రి కోమటిరెడ్డికి ఫోన్ చేయగా.. స్పీకర్ ఆన్ చేసి మాట్లాడారు. మీరు మరలా సీఎం కావాలని ప్రత్యేక పూజలు చేశా అని సీఎంకు మంత్రి తెలిపారు. అందుకు సీఎం ధన్యవాదాలు తెలిపారు. ఆపై మిగతా ఎమ్మెల్యేలతో సీఎం మాట్లాడారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. నల్గొండలో 22 ఎకరాల విస్తీర్ణంలో రూ.200 కోట్ల వ్యయంతో అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రే-టె-డ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను నిర్మిస్తున్నారు. తెలంగాణ విద్యా రంగంలో యంగ్ ఇండియా ఇంటిగ్రే-టె-డ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ద్వారా విప్లవాత్మక మార్పు ప్రారంభం కానుంది. పేద ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావాలని, తెలంగాణ విద్యార్థులు ప్రపంచ స్థాయిలో పోటీ-పడాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు- మంత్రి కోమటిరెడ్డి చెప్పారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన డిజిటల్ లైబ్రరీలు, స్మార్ట్ బోర్డులు, కంప్యూటర్ ల్యాబ్‌లు ఇక్కడ ఉంటాయని

చెప్పారు. పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపే చారిత్రాత్మక కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం తనకు ఎంతో ఆనందంగా ఉందని మంత్రి పేర్కొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## బిఆర్ఎస్‌కు గువ్వల బాలరాజు రాజీనామా

స్పష్టం చేశారు. మన నాయకత్వంలో నేర్చుకున్నాను, ఎదిగాను, సేవ చేసాను. పార్టీ ద్వారా లభించిన గుర్తింపు, గౌరవాన్ని ఎప్పటికీ గుర్తుంచుకుంటానని గువ్వల తెలిపారు. అలాగే, నా మిషన్ మాత్రం కొనసాగుతుంది – చివరి వరుసలో ఉన్న వ్యక్తిని నిలబెట్టడం నా లక్ష్యం అని స్పష్టం చేశారు. గువ్వల బలరాజు తన రాజీనామా వెనుక ఎటు-వంటి నిందలు లేవని, కేవలం గౌరవం , కృతజ్ఞతతోనే పార్టీకి వీడ్కోలు చెబుతున్నానని చెప్పారు. 'ఇది బాధతో కూడిన రాజీనామా – కానీ పార్టీ పట్ల నా గౌరవం మారదఅని తుది వాక్యంలో పేర్కొన్నారు. ఇదిలా ఉంటే.. ఈనెల 9న గువ్వల బాలరాజు బీజేపీలో చేరనున్నారు.

## జర్నలిజంలో నైపుణ్యాలకే ప్రాధాన్యం

సమాచార శాఖ అదనపు సంచాలకులు డి.ఎస్. జగన్ మాట్లాడుతూ, గిరిజన జర్నలిస్టులకు మీడియా అకాడమి శిక్షణా తరగతులు నిర్వహించడం గర్వించదగ్గ విషయం అన్నారు. నేను కూడా గిరిజన బిడ్డనే కాబట్టి ఈ విధంగా మిమ్మలను కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. అదే విధంగా శిక్షణలో పాల్గొంటున్న గిరిజన విలేకరులు మన గిరిజన జాతి ఔన్నత్యాన్ని చాటేలా కృషి చేయాలని కోరారు. శిక్షణా తరగతులలో ప్రముఖ సంపాదకులు కే శ్రీనివాస్ మాట్లాడుతూ, తెలంగాణ జర్నలిజం గతం, వర్తమానం, భవిష్యత్తు – మీడియా ధోరణులు, ఆధునిక యుగంలో మీడియాలో వస్తున్న మార్పుల గురించి వివరించారు. సోషల్ మీడియా యూట్యూబ్ లో వస్తున్న వార్తల గురించి వివరించారు. దిశ ఎడిటర్ మార్కండేయ వార్తా కథనాలు – ప్రత్యేక కథనాలు ఎలా రాయాలో తెలియజేశారు. గిరిజన జర్నలిస్టులు అడవి బిడ్డలు కాబట్టి వారు ప్రత్యేక వ్యాసాలు రాయాలన్నారు.

సీనియర్ జర్నలిస్ట్ గోవింద్ రెడ్డి నేర వార్తల సేకరణలో తీసుకోవలసిన జాగ్రత్తలు, చట్టాలపై అవగాహన ఉండాలని, వార్తలు సేకరించే ముందు నిజనిర్ధారణ చేసుకొని చేసుకుని వ్రాయాలని ఆయన సూచించారు, అలాగే నేర వార్తలు లలో చేయాల్సినవి చేయకూడనివి అంశాలపై క్లుప్తంగా వివరించారు. సీనియర్ జర్నలిస్ట్ దిలీప్ రెడ్డి సమాచార హక్కు చట్టం- 2005 గురించి సమగ్రంగా వివరించి జర్నలిస్టుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మీడియా అకాడమీ కార్యదర్శి ఎన్. వెంకటేశ్వర రావు, గిరిజన జర్నలిస్టులు, తదితరులు పాల్గొన్నారు.

## కేవలం బిసిలకే 42శాతం రిజర్వేషన్లు

బీసీలకు అన్యాయం జరుగుతుంది. రిజర్వేషన్లను భాజపా అడ్డుకుంటోందని ప్రచారం చేస్తోన్న కాంగ్రెస్‌ను బీసీలు నమ్మరని అన్నారు. బిసిల పేరు చెప్పి ముస్లింలకు ఇచ్చే కుట్రలను అడ్డుకుంటామని అన్నారు. ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టే ఉద్దేశం లేదని రామచందర్‌రావు అన్నారు. ముస్లింలకు 10 శాతం ఇస్తే, పదిశాతం బిసిలకు అన్యాయం జరుగుతుందని ఆవేదనను వ్యక్తం చేశారు. స్థానిక ఎన్నికలు నిర్వహిస్తే పాత రిజర్వేషన్లే కొనసాగించాలనేది ఉద్దేశం అని రామచందర్ రావు పేర్కొన్నారు.

# లైఫ్ సైన్సెస్ కేపిటల్‌గా హైదరాబాద్

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ లైఫ్ సైన్సెస్ రంగంలో ఈరోజు చరిత్రక మైలురాయిగా నిలిచిపోతుందన్నారు. 2000లకు పైగా లైఫ్ సెన్సెస్ కంపెనీలు హైదరాబాద్ లో ఉన్నాయని చెప్పారు. 200కి పైగా ప్రఖ్యాత అంతర్జాతీయ సంస్థలు హైదరాబాద్ నగరం నుంచి తమ కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయని తెలిపారు. హైదరాబాద్ లైఫ్ సైన్సెస్ ఆఫ్ ఇండియాగా మార-ుతోందన్నారు. 2047 నాటికి తెలంగాణను ట్రిలియన్ డాలర్ ఎకానమిగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. ఎలీ లిల్లీ సంస్థ లీడర్ షిప్ ను, ఉద్యోగులను హైదరాబాద్ నగరానికి సాదరంగా ఆహ్వానం పలుకుతున్నాను. ఈ రోజు ప్రారంభమైన ఎలీ లిల్లీ నూతన కేంద్రం... ఆ సంస్థ గ్లోబల్ కార్యకలాపాలను మరింత వేగవంతం చేయడానికి ఉపయోగపడుతుంది. ఈ టెక్నాలజీ, ఇన్నోవేషన్ సెంటర్, ప్రపంచవ్యాప్తంగా రోగులకు



పరిష్కారాల కోసం పరిశోధనలో కీలక పాత్ర పోషిస్తుంది. ఎలీ లిల్లీ సంస్థను హైదరాబాద్ నగరంలో ఏర్పాటు- చేయడమంటే ఈ నగరం ఘనతను మీరు ప్రపంచానికి చాటి చెప్పినట్లే. హైదరాబాద్ నగరంలో టాలెంట్ ఉంది, లీడర్‌షిప్ ఉంది, విజన్ ఉంది, మంచి పాలసీ ఉంది, మౌలిక సదుపాయాలు ఉన్నాయి. అందుకే ఎలీ లిల్లీ లాంటి గ్లోబల్ లీడర్‌కు ఇది అనుకూలమైన కేంద్రంగా మారింది. భారతదేశ లైఫ్ సైన్సెస్ రాజధానిగా హైదరాబాద్ ఇప్పటికే గుర్తింపు పొందిందని అన్నారు. భారత్‌లో ఫార్మాస్యూటికల్ ఉత్పత్తిలో సుమారు 40 శాతం తెలంగాణలోనే జరుగుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న ప్రతి 3 టీ-కాలలో ఒకటి హైదరాబాద్‌లో అభివృద్ధి చేయడం లేదా తయా-రవుతుండటం మాకు గర్వకారణం. హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీ, భారత దేశంలోని అతిపెద్ద లైఫ్ సైన్సెస్ పరిశోధన-అభివృద్ధి సముదాయంగా నిలిచింది. ప్రపంచంలోని అగ్రశ్రేణి ఫార్మాస్యూటికల్, బయో-టె-క్నాలజీ సంస్థల కోసం హైదరాబాద్ అత్యంత ప్రాధాన్యత కలిగిన ప్రపంచ గమ్యస్థానంగా మారింది. ఈరోజు, ఎలీ లిల్లీ సంస్థ రాకతో, లైఫ్ సైన్సెస్ రంగంలో మేము మరో మెట్టు-కు చేరుకున్నాం. మధుమేహం, ఆంకాలజీ, ఇమ్యునాలజీ, న్యూరోసైన్స్ రంగాలలో ఎలీ లిల్లీ సంస్థ కృషి ఒక గేమ్‌ఛేంజర్ గా నిలిచిపోతుందని అన్నారు.

## కాళేశ్వరం కాంగ్రెస్ కమిషన్

కమిషన్ రిపోర్ట్ ఊహించినదేనని స్పష్టం చేశారు. దీనిపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాళేశ్వరం, సుందిళ్ల, మేడిగడ్డ బ్యారేజీలను నిర్మించారు. అయితే 2023 అక్టోబర్‌లో మేడిగడ్డ బ్యారేజీలోని పిల్లర్లు కుంగాయి. ఇంతలో అసెంబ్లీ ఎన్నికలు వచ్చాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం ఏర్పాటైంది. అనంతరం ఈ ప్రాజెక్ట్‌లో చోటు- చేసుకున్న అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దాదాపు 15 నెలలపాటు ఈ కమిషన్ విచారణ జరిపింది. చివరకు జులై 31వ తేదీన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్.. తన నివేదికను నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాకు అందజేసింది. ఆగస్టు 1వ తేదీన పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు ఈ నివేదికను సీఎం రేవంత్ రెడ్డికి అందజేశారు. ఈ నివేదికపై ముగ్గురు అధికారులతో ఒక కమిటీని ప్రభుత్వం ఏర్పాటు-చేసింది. ఈ కమిటీ- ఆదివారం సమావేశమై.. చర్చింది. ఈ కమిటీ-అందించిన నివేదికపై తెలంగాణ సచివాలయంలో సోమవారం జరిగిన కేబినెట్ భేటీ-లో ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. అదీకాక లక్షల కోట్ల రూపాయిలతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించారని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ స్పష్టం చేసింది. ఇంకా చెప్పాలంటే.. ఈ ప్రాజెక్ట్‌కు కర్మ, కర్త, క్రియ అంతా కేసీఆర్ అని చెప్పకనే చెప్పింది. ఇదిఆవుంటే కేసీఆర్ యాగం చేయనున్నారంటూ జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

చెప్పారు. కోర్టు తీర్పును గౌరవించి ఈ దీక్షను ఇంతటితో ముగిస్తున్నామన్నారు.

ఈ పోరాటం ఆగదని.. అనేక రూపాల్లో చేస్తామని ఈ సందర్భంగా ఆమె ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ ధర్నాలతో సాధించేది ఏం లేదన్నారు. మీరు రాష్ట్రపతి వద్దకు వెళ్లండంటూ తెలంగాణ ప్రభుత్వంలోని పెద్దలకు ఆమె సూచించారు. అంతకుముందు ఆమె ఇందిరాపార్క్ వద్ద దీక్షకు దిగారు. తెలంగాణ జాగృతి ఈరోజు చేసే పోరాటం చరిత్రలో నిలిచిపోతుందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కవిత ధర్నాచౌక్ వద్ద 72 గంటల నిరాహార దీక్షను చేపట్టారు. బీఆర్ అంబేద్కర్, ఫులే, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాలకు ఆమె నివాళి అర్పించారు. కార్యక్రమానికి పెద్దఎత్తున కార్యకర్తలు, తెలంగాణ జాగృతి శ్రేణులు తరలివచ్చి ఆమెకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. తెలంగాణలో ప్రతి ఒక్కరికీ రాజ్యాధికారంలో వాటా కావాలి, ఆర్థిక అవకాశాలు రావాలి. సమాజంలో సగ భాగం బీసీలు ఉన్నారు. వాళ్లకు రాజకీయంగా సమ ప్రాధాన్యం దక్కాలనే ఉక్కు సంకల్పంతో ఈ దీక్ష చేపట్టాం. కామారెడ్డి డిక్లరేషన్‌లో చెప్పినట్లు బీసీలకు న్యాయం చేయాలని గత కొన్ని నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం వెంట పడుతున్నాం. అందరి ఆకాంక్ష ఒకటే.. స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి. కానీ రాష్ట్ర ప్రభుత్వం భాజపా మీద నెపం పెట్టి తప్పించు కోవాలని చూస్తోంది. బీసీ బిల్లుపై భాజపా లేవనెత్తిన అనుమానాలను సీఎం నివృత్తి చేయాలి. ముస్లింలకు అదనంగా 10 శాతం రిజర్వేషన్లు ఇస్తామని రేవంత్‌రెడ్డి హామీ ఇవ్వాలి. ముస్లింలను మినహాయించి బీసీలకే 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పాలి. అప్పుడు భాజపా ఎందుకు ఒప్పుకోదో మేమూ చూస్తాం. ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్‌కు ప్రత్యేకంగా పార్లమెంటులో బిల్లు పెట్టాలి. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఇందుకు కృషి చేయాలని కవిత అన్నారు.

# కాళేశ్వరం కోసం అధిక వడ్డీలతో రూ.84వేల కోట్ల అప్పు

మొదటి పేజీ తరువాయి

మేడిగడ్డతోపాటు- అన్నారం, సుందిళ్ల ప్రా-జెక్టుల్లోనూ ఇదే సమస్య ఉందని కమిటీ-వెల్లడించింది. మూడు బ్యారేజీల్లో నీటి నిల్వకు అవకాశం లేదని తెలిపింది. తుమ్మిడిహట్టి వద్ద నీళ్లు లేవన్న కేసీఆర్ నిర్ణయం నిజాయతీతో కూడింది కాదని జస్టిస్ పీసీ ఘోష్ కమిటీ-పేర్కొంది. అక్కడ తగినంత నీరు ఉందని అప్పటి కేంద్రమంత్రి ఉమాభారతి చెప్పారు. 70శాతం నికర నీటి లభ్యత ఆధారంగా హైడ్రాలజీ క్లియరెన్స్ ఇచ్చినట్లు- కేంద్రం లేఖ రాసింది. కేంద్రం నిర్ణయాన్ని కాదని నీటి




లభ్యత లేదని గత ప్రభుత్వం లేఖ రాసింది. ఆ లేఖ వెనుక దురుద్దేశాలు ఉన్నాయని అర్థం అవుతోంది. కేసీఆర్ వేసిన నిపుణుల కమిటీ-మేడిగడ్డ వద్ద బ్యారేజ్ వద్దని చెప్పింది. ప్రాణహిత మీద బ్యారేజ్ కట్టొచ్చని సూచించింది. నిపుణుల కమిటీ- నివేదికను పక్కనపెట్టి, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పణంగా పెట్టి మేడిగడ్డ వద్ద బ్యారేజ్ కట్టాలని నిర్ణయించారు. ప్రాజెక్టుపై అప్పటి క్యాబినెట్ భేటీ-లో చర్చించలేదు. సీఎం నోటిమాట మేరకు కాంట్రాక్టులు ఇచ్చారు. ప్రజాధనం కాంట్రాక్టర్లకు ఇచ్చేందుకు విలువలను రివైజ్ చేశారు. మేడిగడ్డ నిర్మాణంపై అప్పటి నీటిపా-రుదల మంత్రి నిర్ణయం చట్టబద్ధం కాదు. మేడిగడ్డ నిర్మాణానికి ఇచ్చిన జీవోను క్యాబినెట్ సమావేశంలో పెట్టలేదు. ఇంతపెద్ద ప్రాజెక్టుకు క్యాబినెట్ ఆమోదం అవసరం.. తప్పనిసరి కూడా. క్యాబినెట్ ఆమోదం లేకుండా ప్రాజెక్టు నిర్మాణం చేయకూడదు. మేడిగడ్డ నిర్మాణానికి ఇచ్చిన జీవోలు 230, 231, నిర్మాణ అనువ-ుతులు చట్ట వ్యతిరేకం. కాళేశ్వరం రూపకల్పన, నిర్మాణం, నిర్వహణ అన్నింటికీ కేసీఆర్ వ్యక్తిగతంగా బాధ్యుడని కమిటీ- పేర్కొంది'అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వివరించారు.

## మరోమారు భారత్‌పై ట్రంప్ అక్కసు

వచ్చిన సంగతి తెలిసిందే. రష్యా నుంచి భారత్ భారీగా చమురు కొనుగోలు చేస్తోందని, ఆ చమురును మళ్లీ విక్రయిస్తోందన్నారు. బహిరంగ మార్కెట్‌లో చమురు విక్రయించి భారత్ లాభం గడిస్తోందంటూ ఆక్షేపించారు. భారత్ పెద్ద మొత్తంలో చమురు కొనుగోలు చేయడం వల్ల రష్యాకు భారీగా ఆర్థిక వనరులు చేకూరుతున్నాయని, అందుకే ఉక్రెయిన్‌తో యుద్ధం ఆపడం లేదని విమర్శించారు.

ఈ మేరకు ఆయన సొంత సామాజిక మాధ్యమం ట్రూత్ సోషల్‌లో పోస్టు చేశా-రు. 'రష్యాతో యుద్ధం వల్ల ఉక్రెయిన్‌లో ఎంత మంది ప్రాణాలు కోల్పోతున్నారో వాళ్లకు అవసరం లేదు. అందుకే భారత్‌పై సుంకాలను మరింత పెంచబోతున్నామని ట్రంప్ పేర్కొన్నారు.

## జార్ఖండ్ మాజీ సీఎం శిబూ సోరెన్ కన్నుమూత

మొదటి పేజీ తరువాయి

ఝార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి శిబూసోరెన్ (81) కన్నుమూశారు. మూత్రపిండాల సమస్యతో బాధపడుతూ దిల్లీలోని గంగారాం ఆస్పత్రిలో ఆయన తుదిశ్వాస విడిచారు. ఈ విషయాన్ని ఆయన కుమారుడు, ఝార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ ఎక్స్ వేదికగా వెల్లడించారు. మన ప్రియనేత దిషోమ్ గురూజీ మనల్ని విడిచివెళ్లిపోయారు. నాకు సర్వం కోల్పోయినట్టుగా ఉంది' అని ఉద్వేగపూరితంగా రాసుకొచ్చారు. ప్రస్తుతం బిహార్‌లో భాగమైన రామ్‌గఢ్ జిల్లాలో శిబూసోరెన్ జన్మించారు. ఆయన సతీమణి పేరు రూపీ సోరెన్. ఆయనకు నలుగురు సంతానం. ముగ్గురు కుమారులు హేమంత్, బసంత్, దుర్గా సోరెన్. కుమార్తె పేరు అంజలి. 2009లో దుర్గా సోరెన్ మృతి చెందారు. బసంత్ ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. సంతాల్ కమ్యూనిటీ-కి చెందిన శిబు సోరెన్... వామపక్ష నేత ఏకే రాయ్, కుర్మి మహతో బినోద్ బిహారీ మహతోతో కలిసి 1972లో ఝార్ఖండ్ ముక్తి మోర్చాను ఏర్పాటు- చేశారు. తర్వాత ప్రత్యేక రాష్ట్రం కోసం చేసిన పోరాటంలో కీలక నేతగా ఎదిగారు. ఆ పోరాట ఫలితంగా 2000లో ఝార్ఖండ్ రాష్ట్రంగా ఏర్పడింది. 2005లో ఆయన తొలిసారి సీఎం అయ్యారు. ఆయన మూడు సార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పటికీ.. ఒక్కసారి కూడా పూర్తికాలం పదవిని నిర్వహించలేక పోయారు. 2004లో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ క్యాబినెట్‌లో మంత్రిగా బాధ్యతలు స్వీకరించినా.. అక్కడా అదే పరిస్థితి. 1974 నాటి కేసు కారణంగా రాజీనామా చేయాల్సి వచ్చింది. తన మాజీ కార్యదర్శి హత్య కేసులో దోషిగా తేలడంతో మరోసారి కేంద్రమంత్రి పదవిని కోల్పోయారు. ఒక హత్యకేసులో కేంద్రమంత్రి దోషిగా తేలడం అదే తొలిసారి. అయితే దిల్లీ హైకోర్టు తర్వాత ఆయన్ను నిర్దోషిగా తేల్చింది. శిబూ సోరెన్‌కు నాలుగు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ చరిత్ర ఉంది. ఆయన ఎనిమిది సార్లు లోక్‌సభ, రెండు సార్లు రాజ్యసభకు ప్రాతినిధ్యం వహించారు. ఆయన మృతిపట్ల రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ సంతాపం తెలియజేశారు. శిబూసోరెన్‌జీ అట్టడుగు స్థాయి నుంచి ప్రజాజీవితంలో ఉన్నత-స్థాయికి ఎదిగారు. ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేశారు. గిరిజనులు, పేదలు, అణగారిన వర్గాలకు సాధికారత కల్పించడం కోసం కృషి చేశారు. ఆయన మరణం బాధాకరం. ఇప్పుడు ఆయన కుటు-ంబం, అభిమానుల గురించే నా ఆలోచనంతా. ఇప్పటికే హేమంత్ సోరెన్‌జీతో మాట్లాడాను. ఓం శాంతి అని మోదీ ఎక్స్ వేదికగా వెల్లడించారు.. శిబూ సోరెన్ ఈరోజు ఉదయం 8:56 గంటలకు మరణించినట్లు- ప్రకటించారు. మూ-త్రపిండాల సమస్యలతో బాధపడుతున్న సోరెన్‌కు నెలన్నర క్రితం స్ట్రోక్ వచ్చింది. ఆయన దాదాపు నెల రోజులుగా లైఫ్ సపోర్ట్ సిస్టమ్‌లో ఉన్నారు. వైద్యుల బృందం ఐసీయూలో నిరంతరం ఆయన్ని పర్యవేక్షించింది. కానీ చివరికి ఆయన్ని కాపాడలేకపోయారు.

# కాళేశ్వరం కమిషన్‌కు కేబినేట్ ఆమోదం

మొదటి పేజీ తరువాయి

ఇందులో రాజకీయ ఆరోపణలు లేవు. ఇది ప్రభుత్వం ఇచ్చిన రిపోర్టు కాదు.. స్వతంత్ర న్యాయ విచారణ కమిషన్ ఇచ్చిన రిపోర్టు. కాళేశ్వరం నిర్మాణం, నిర్వహణ అవకతవకలు అన్నింటికీ బాధ్యుడు, జవాబుదారీ అప్పటి సీఎం కేసీఆరే అని నివేదికలో పేర్కొన్నారు. నిపుణుల కమిటీ- సూచనలకు కాకుండా సొంత నిర్ణయంతోనే మేడిగడ్డ వద్ద బ్యారేజీని నిర్మించారు. రాష్ట్ర ప్రయోజనాలకు వ్యతిరేకంగా వ్యవహరించారు. అవినీతి, ఆశ్రిత పక్షపాతంతో కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని ఆరోపించారు. కాళేశ్వరం అవకతవకలపై విచారణ చేయిస్తామని మేనిఫెస్టోలో చెప్పామని, కమిషన్ చైర్మన్‌గా వ్యవహరించిన పీసీ ఘోష్ నిబద్ధత ఉన్న వ్యక్తి అని రేవంత్ చెప్పారు. కేసీఆర్, హరీష్ రావు సహా అనేక మందిని ఘోష్ విచారించారని, 16 నెలల విచారణ తరువాత 665 పేజీల నివేదిక ఇచ్చారని సీఎం తెలిపారు. ఊరు, పేరు, అంచనాలు మార్చి అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని..అలా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ వారి హయాంలోనే కూలిపోయిందని సీఎం విమర్శించారు. వైఎస్‌ఆర్ సీఎంగా ఉన్నప్పుడు ప్రాణహిత చేవెళ్లను ప్రారంభించారని, రీడిజైనింగ్ పేరుతో కేసీఆర్ డిజైన్లను మార్చారని ఆరోపించారు. ప్రాజెక్ట్ నిర్మించిన మూడేళ్ల లోపే మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయిందని సీఎం గుర్తు చేశారు. అన్నారం, సుందిళ్లలో కూడా లోపాలున్నాయని రిపోర్ట్ ఇచ్చిందని సీఎం రేవంత్ చెప్పారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చిస్తామని, త్వరలోనే అసెంబ్లీకి నివేదికను రిపోర్ట్ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అన్ని పార్టీల సూచనలు, అభిప్రాయాలు తీసుకుంటామని సీఎం తెలిపారు. అందరి ఆమోదం మేరకు ఏం చేయాలో నిర్ణయిస్తామని రేవంత్ చెప్పారు.

ప్రజాప్రతినిధులకు కమిషన్ నివేదిక ఇస్తామని, అందరూ స్వేచ్ఛగా అభిప్రాయాలు చెప్పొచ్చని సీఎం రేవంత్ వెల్లడించారు. ఎవరి పైనా వ్యక్తిగత ద్వేషంతో నిర్ణయాలు తీసుకోవడం లేదని, కమిషన్ రిపోర్ట్‌పై ఎవరు ఏ రకంగా మాట్లాడతారనేది వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి)
తెలుగు దినపత్రిక

# విద్యార్థుల వికాసం కోసం ప్రతి విద్యార్థి భాగస్వామ్యం కావాలి



పద్మక్రాంతి, ఆగస్టు 4,(యాచారం):

మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామంలో విద్యార్థుల వికాసం కోసం - విద్యార్థుల భాగస్వామ్యంతో నిర్మితమైన శ్రీశ్రీశ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయం, పవిత్రమైనది శక్తివంతమైనది. చరిత్ర లో నిలిచేది అమ్మవారికి హంస వాహనం (రథం)కోసం10 వేల మంది పైగా చిన్నారులను (పాఠశాల విద్యార్థులు) భాగస్తులను చేసే మరో అద్భుత కార్యానికి జ్ఞానసరస్వతి సంస్థాన్ ద్వారా నిర్ణయం తీసుకున్నారు. నందినాథ క్షేత్రానికి 50 కిలోమీటర్స్ పరిధిలోని అన్ని రకాల పాఠశాలను సందర్శించి,ఆయా విద్యాసంస్థల యాజమాన్యాల సమన్వయంతో విద్యార్థులను భాగస్వామ్యం చేయాలనే సంకల్పంతో జ్ఞానసరస్వతి సంస్థాన్ కార్యాచరణ సిద్ధం చేసుకున్నది. సంస్థాన్ తరపున పాఠశాలకు వెళ్ళాలిన బృందాలకు సంకల్ప భవన్ లో పరిచయాలు సంస్థాన్ వ్యవస్థాపకులుసదా వెంకట్ రెడ్డి నిర్వహింస్తారు. అమ్మవారికి హంస వాహనం కోసం 6 నుండి 10వ తరగతి విద్యార్థులు రోజూ శ్లోకం - రోజుకో రూపాయి అనే నినాదం తో 108 రోజుల పాటు విద్యార్థులు పొదుపుచేసి అందించిన విరాళాలతో మాత్రమే అమ్మవారికి హంస వాహనం(రథం)సమకూర-చ్చతామనితెలిపారు. అదేవిధంగా ప్రతీ నెలా విద్యార్థులతో నిర్వహించే మూలా నక్షత్రం హెూమంలో పాల్గొనేలా ఆయా విద్యాసంస్థలను ఆహ్వానిస్తారు. అడిగిన విద్యాసంస్థలకు సరస్వతి మాత విగ్రహం ను ఉచితంగా ఆలయం తరపున అందిస్తామన్నారు.

ఈ మహా కార్యం ద్వారా విద్యార్థులకు చిన్నతనంలోనే సమాజంలోభాగస్వామ్యం అయ్యే అవకాశం,పొదుపు చేసే గుణం, సమర్పణ భావనతో పాటు క్రమ శిక్షణ ఏర్పడతాయనీ సదా వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. సుమారు108 మందితో 10 బృందాలు,10 మండలాల్లో కనీసం108 విద్యాసంస్థలను ఆగస్టు / సెప్టెంబర్ మాసాలలో కలిచేలా కార్యాచరణ ఉంటుందని పేర్కొన్నారు. ఆయా విద్యాసంస్థల యా-జమాన్యాలను, విద్యార్థుల తల్లి దండ్రులను ఈ మహా కార్యంలో తమ పిల్లలను పాల్గొనేలా ప్రోత్సహించాలని జ్ఞానసరస్వతి సంస్థాన్ తరపున అభ్యర్ధన చేశారు.

# భూ కబ్జాదారుల మీద చర్యలు తీసుకోవాలి!

- ప్రభుత్వ భూములను పరిరక్షించాల్సిన ప్రభుత్వ అధికారులే భూ కబ్జాదారులకు అండ
- భూముల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోదుకొండ్ల ప్రవీణ్



పద్మక్రాంతి, ఆగస్టు 4,(యాచారం):

ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని భూముల పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గోదుకొండ్ల ప్రవీణ్ సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వినతి పత్రం అందజేశారు. మండలంలోని మాల్ గ్రామపంచాయతీ నల్లవెల్లి రెవెన్యూ సర్వే నెంబర్ 567,531 లో ప్రభుత్వ భూమిని కొంత మంది వ్యక్తులు కబ్జా చేసి,ఆ భూమిలో అక్రమంగా ఇంటి నెంబర్లని సృష్టించుకుని డాక్యుమెంట్లు తయారు చేసుకొని రిజిస్ట్రేషన్లు చేసుకొని లావాదేవీలు జరుపుతున్నారని అన్నారు. ఇదే విషయం మీద గతంలో పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ నామ మాత్రం గానే చూసి చూడనట్లు వదిలి వేశారని ఆరోపించారు. కబ్జా చేసిన వారిపై చర్యలు ఇంతవరకు తీసుకోలేదని,పలు పత్రికల్లో కథనాలు వచ్చినప్పటికీ స్పందన లేదని,ఇప్పటికైనా కబ్జా కు గురైన ప్రభుత్వ భూమిని పరిరక్షించి, సర్వే చేసి హద్దులు నియమించి పి ఓ టి చట్టం క్రింద భూమిని స్వాధీన పరచుకొని కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వినతి లో పేర్కొన్నారు.

# తల్లిపాల వారోత్సవాలు

రామకృష్ణాపూర్ ఆగస్టు 4 (పద్మక్రాంతి):



క్యాతన్ పల్లి మున్సిపాలిటీలోని పోచమ్మ బస్తీ సెక్టార్ లోని పాత తిమ్మాపూర్ లోని అంగన్వాడీ కేంద్రం లో సోమవారం తల్లి పాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిడిపిఓ విజయ లక్ష్మి, సూపర్ వైజర్ జ్యోతి లు హాజరయ్యారు. సి.బి.ఈ ఈవెంట్ లో భాగంగా గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు, పిల్లలకు అక్షర అభ్యాసాలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ముర్రు పాల ప్రాముఖ్యతను వివరిస్తూ శిశువుకు 6 నెలల నిండే వరకు తల్లి పాలు పట్టించాలని కోరారు. తల్లి పాలు త్రాగడం ద్వారా పిల్లలకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని, తద్వారా తల్లిబిడ్డల ఆరోగ్యం బాగుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు,తల్లులు,



# ఏపిఎంగా సాంబశివుడు బాధ్యతలు స్వీకరణ



పద్మక్రాంతి, ఆగస్టు 4(ఇబ్రహీంపట్నం ప్రతినిధి):

ఇబ్రహీంపట్నం మండల నూతన ఏపిఎం గా బాధ్యతలు స్వీకరించిన సాంబశివుడు ని సన్మానించిన మహిళా సంఘాలు,సి సిలు,విఓఏలు,మహిళా సంఘాలు దివ్యంగుల సంఘాలు వృద్ధాప్య సంఘాల ఆధ్వర్యంలో శాలువతో ఘనంగా సన్మానించారు. రమాదేవి, బాలమణి, లత ,శ్రీనివాస్,పర్విన్, లలిత,అనురాధ, సునిత, మమత ,జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# విజయం సాధించిన వృద్ధ దంపతులకు ఎస్పీ అభినందనలు.



కొమరం భీమ్ ఆసిఫాబాద్, ఆగస్టు 4,(పద్మక్రాంతి ప్రతినిధి ):

కృషి,తపన,పట్టుదల ఉంటే జీవితంలో ఏదైనా సాధించవచ్చు అన్న ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్. అథ్లెటిక్స్ లో రాష్ట్ర స్థాయి లో ప్రతిభ కనబరిచిన ఆనందరావు, శకుంతల దంపతులను అభినందించిన జిల్లా ఎస్పీ. సికింద్రాబాద్ లోని జింఖానా గ్రౌండ్ లో 03-08-2025 న స్పోర్ట్స్ అథ్లెటిక్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ నిర్వహించిన పరుగు పందెం మరియు నడక పోటీల్లో పాల్గొని మొదటి స్థానంలో నిలిచిన దంపతులను ఎస్పీ,జిల్లా పోలీస్ కార్యాలయంలో అభినందించారు. అసిఫాబాద్ మండలం బూరుగుడ గ్రామానికి చెందిన వి. ఆనందరావు 55 వయసు గ్రూపులో మూడు కిలోమీటర్ల వాక్,1500 మీటర్ల పరుగు పందెంలో పురుషుల విభాగంలో రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం సంపాదించారు. వారి సతీమణి శకుంతల 50 వయసు గ్రూప్లో మూడు కిలోమీటర్ల వాక్, 1500 మీటర్ల పరుగు పందెంలో మహిళా విభాగంలో రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం సాధించారు. ఎస్పీ మాట్లాడుతూ పెద్ద వయసు ఉన్న ఆనందరావు,శకుంతల దంపతులు రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ లో పాల్గొని కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకోవచ్చారని తెలిపారు. ఈ వృద్ధ దంపతులు ఎంతోమందికి ఆదర్శం అని కొనియాడారు. కృషి తపన పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు అని క్రీడల పట్ల ఆసక్తి అనేది వయసుతో పనిలేదని అన్నారు.

# ఓం విహార్ కాలనీలో "కమ్యూనిటీ హాల్ " నిర్మించండి

- ప్రజావాణిలో వినతి పత్రం అందించిన
- అనంత రెడ్డి,కాలనీ అసోసియేషన్ సభ్యులు



మేడిపల్లి,ఆగస్టు 04,పద్మక్రాంతి:

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 24వ డివిజన్ ఓం విహార్ కాలనీలో కాలనీ పార్క్ ప్రహరి గోడను అదేవిధంగా కమ్యూనిటీ హాల్ ను నిర్మించాలని కోరుతూ డివిజన్ మాజీ కార్పొరేటర్ యంపల్ల అనంతరెడ్డి ఆధ్వర్యంలో ఓం విహార్ కాలనీ అధ్యక్షుడు అయోధ్య యాదవ్, జనరల్ సెక్రెటరీ బుచ్చిరెడ్డి,కృష్ణారెడ్డి సంగారెడ్డి,నాగభూషణం,జీవన్ రెడ్డి తదితరులు మున్సిపల్ కార్యాలయంలో ప్రజావాణిలో డిఈ కి వినతి పత్రం అందించారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణం, ప్రహరీ గోడ నిర్మాణం త్వరగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# మైసమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

- మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి
- ఘనంగా ఇప్పలగడ్డ మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం
- ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎంపీపీ



కొత్తూరు, ఆగస్టు 04 ( పద్మక్రాంతి ప్రతినిధి ):

మైసమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి అన్నారు. సోమవారం కొత్తూరు మండలంలోని సిద్దాపూర్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎల్లారం శేఖర్ రెడ్డి,గ్రామస్తుల సహకారంతో నూతనంగా నిర్మించిన ఇప్పలగడ్డ మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు రవి నాయక్, రమేష్ నాయక్, మాజీ ఎంపిటిసి జంగయ్య,మోడీ దర్శన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు దయ్యాల మల్లేష్, బోకుల రాజు,రాములు గౌడ్,నరేందర్ రెడ్డి,దయానంద రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# బోడుప్పల్ "బంగారు బోనం"



మేడిపల్లి,ఆగస్టు 04,పద్మక్రాంతి:



- ప్రశాంతంగా ముగిసిన బోనాల పండుగ ఉత్సవాలు
- ఘనంగా 2వ రోజు రంగం, భవిష్యవాణి
- పోలీస్ అధికారులకు,మున్సిపల్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపిన వజ్రేష్ యాదవ్

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భక్తుల కోరికలు తీర్చే కొంగుబంగారం,అత్యంత మహిమాత్మక తల్లి, బోడుప్పల్ ప్రజల కల్పవల్లి,శ్రీ బంగారు మైసమ్మ తల్లికి నిర్వహించే "బోనాల ఉత్సవాలు" గత రెండు రోజులుగా శివసత్తుల పూనకాలు,డప్పుల దరువులు, యువకుల ఆటలు,మైసమ్మ డీజే పాటలు,మహిళల బోనాలతో అంగరంగ వైభవంగా,కన్నుల పండుగగా జరిగింది. మొదటి రోజు ఉత్సవాలలో భాగంగా ఆదివారం ఉదయం నుండి సాయంత్రం వరకు అత్యంత భక్తి,శ్రద్ధలతో యువతులు, మహిళలు శ్రీ బంగారు మైసమ్మ తల్లికి బోనాలను సమర్పించారు. సాయంత్రం విద్యుత్ కాంతులతో,డీజే పాటలతో,యువకులు ఉత్సాహంగా చేసిన డాన్సులు పలు కాలనీల నుండి తీసిన ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. 2వ రోజు ఉత్సవాలలో భాగంగా గ్రామ పెద్దలు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీలకతీతంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు

మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,మాజీ కార్పొరేటర్,కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు పోగుల నరసింహ రెడ్డి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,సీనియర్ నాయకులు,ఆలయ కమిటీ అధ్యక్షుడు బొబ్బల లక్ష్మారెడ్డి,మాజీ కార్పొరేటర్లు,ఆలయ కమిటి ప్రతినిధులు,మాజీ కార్పొరేటర్లు,మాజీ కో ఆప్షన్స్ సభ్యులు,వివిధ పార్టీల నాయకులు, వివిధ డివిజన్ల అధ్యక్ష,కార్యదర్శులు, గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
తెలుగు దినపత్రిక

## తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు
# 42% రిజర్వేషన్ కల్పించాలి

- మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి వోడ్నాల శ్రీనివాస్



**మంచిర్యాల ఆగస్టు 4 (పద్మక్రాంతి):**

తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి వోడ్నాల శ్రీనివాస్ అన్నారు. ఢిల్లీలో ఈనెల 6వ తేదీన జంతర్ మంతర్ వద్ద టీపీసీసీ ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నా కార్యక్రమానికి సోమవారం చెన్నూరు నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీగా తరలివెళ్లారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఆమోదించిన బీసీ రిజర్వేషన్ బిల్లును రాష్ట్రపతికి పంపించి ఆమోదించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ చెన్నకేశవ స్వామి రేణుక విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్న కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు గుర్క జయపాల్ యాదవ్



**పద్మక్రాంతి, ఆగస్టు 4, (కల్వకుర్తి ప్రతినిధి ):**

వెల్దండ మండలంలోని కోట్ర గ్రామంలో శ్రీ చెన్నకేశవ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు ఈ కార్యక్రమానికి కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం శ్రీ చెన్నకేశవ స్వామిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా గ్రామస్తులు ఆలయ కమిటీ నిర్వాహకులు ఘనంగా శాలువతో సన్మానించారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ. ప్రతి గ్రామంలో దేవాలయ విగ్రహ ప్రతిష్టలు చేయాలి అందరూ దైవ మార్గంలో ఉండాలి శ్రీ చెన్నకేశవ స్వామి విగ్రహ ప్రతిష్ట సందర్భంగా గ్రామంలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని పాడిపంటలతో సంతోషంగా ఉండాలని సందర్భంగా అని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ.ఎంపీటీసీ రాములు.టిఆర్ఎస్ పార్టీ యూత్ వింగ్ మండల అధ్యక్షులు.జంగిలి యాదగిరి యువ నాయకులు ఆనంద్.గణేష్. అల్లాజి. శ్రీను అశోక్.భాస్కర్.మల్లయ్య జంగయ్య.లక్ష్మయ్య.వెంకటయ్య కృష్ణయ్య.గణేష్.మరియు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిరుపేద కుటుంబ ఇంటి నిర్మాణానికి చేయూత

- ట్రస్టు ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్



**పద్మక్రాంతి, ఆగస్టు 4, (కల్వకుర్తి ప్రతినిధి):**

వెల్దండ మండల%శీ% అజిలాపూర్ గ్రామానికి చెందిన గోరేటి ఆంజనేయులు తండ్రి చెన్నయ్య నిరుపేద కుటుంబానికి చెందిన వారు కావడంతో వారు నిర్మించుకున్న ఇంటి నిర్మాణం అసంపూర్తిగా మిగిలిపోవడంతో స్థానిక బి ఆర్ఎస్ పార్టీ నాయకులు.సిద్ధమోని రమేష్ గౌడ్.తో కలిసి మిషన్ భగీరథ రాష్ట మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ నీ హైదరాబాద్ లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా సంప్రదించగా వెంటనే స్పందించి తన ట్రస్ట్ నుండి సిమెంట్%ం% ఇటుక, ఇప్పించడం జరిగింది.నిరుపేద కుటుంబానికి చెందిన సులోచన కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ కి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు.సిద్దమోని రమేష్ గౌడ్,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ కి బయలు దేరిన రెబ్బెన మండల కాంగ్రెస్ నాయకులు



**రెబ్బెన, ఆగస్టు 4 (పద్మక్రాంతి):**

బీసీ లకు 42 % స్థానిక సంస్థలు, విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్ బిల్లు ఆమోదం కొరకు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడానికి కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో నిర్వహించే సమావేశానికి రెబ్బెన మండలం నుండి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లావుడ్య రమేష్, సీనియర్ నాయకులు కేసరి కిషన్ గౌడ్, మద్దెల సురెందర్ రాజు, లింగంపల్లి ప్రభాకర్, ఎర్రం తిరుపతి, క్రాంతి, ఒరగంటి రమేష్, ఢిల్లీ కి బయలుదేరారు.



## ఎక్కడో.... పుట్టి ఎక్కడో... పెరిగి ఇక్కడే కలిశాం

## ప్రభుత్వ జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థుల

# అపూర్వ ఆత్మీయ సమ్మేళనం

**పద్మక్రాంతి ఆసస్టు 04 (చేవేళ్ల, ప్రతినిధి):**

ఎక్కడో.... పుట్టి ఎక్కడో... పెరిగి ఇక్కడే కలిశాం అంటూ నవాబుపేట్ మండల పరిధిలోని వట్టి మీనేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. 2011-12 ఆర్థిక సంవత్సరానికి చెందిన ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో పూర్వ విద్యార్థులంతా 13 సంవత్సరాల అనంతరం ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకున్నారు. వారంతా ఆనాడు చదువుకున్నటువంటి జ్ఞాపకాలు గుర్తు చేసుకొని ఆటపాటలతో ఆనందంగా గడిపారు.పూర్వ విద్యార్థులందరూ కలిసి గురువులందరికి ఘనంగా సన్మానం చేశారు. ఫ్రెండ్షిప్ డే రోజునే వారంతా పూర్వ విద్యార్థుల సమ్మేళనం లో ఒకరినొకరు కలుసుకోవడం వారంతా చాలా సంతోషం వ్యక్తం చేశారు. ఉన్నత విద్యలు చదివి ఉన్నత శిఖరాలను అందుకోవాలని పూర్వ విద్యార్థులకు గురువులందరు సూచనలు తెలియజేశారు. 13 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం చాలా శుభ పరిణామం అని గురువులందరూ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధానోపాధ్యాయులు స్వామి, గోపికృష్ణ, జగదీశ్వర్, బుచ్చిరెడ్డి, వీరేశం, వెంకటయ్య, ఉషా, రవీందర్ నాయక్ పూర్వ విద్యార్థులు అందరూ పాల్గొని సంతోషం వ్యక్తం చేశారు.

# రైతులకు ఎరువుల కొరత సృష్టించొద్దు

## ఎరువుల షాపులను తనిఖీ చేస్తున్న అనురాధ





**పద్మక్రాంతి ఆసస్టు 04 (చేవేళ్ల, ప్రతినిధి):**

రైతులకు ఎరువుల పూల షాపుల యజమానులు కొరత సృష్టించకూడదని మొయినాబాద్ మండల వ్యవసాయ అధికారిణి అనురాధ అన్నారు. రైతులకు ఎరువులు అందుబాటులో ఉండేలా చూడాలని మండల కేంద్రంలోని వివిధ ఎరువుల షాపును ఆమె తనిఖీ చేశారు. రైతులకు ఎరువుల షాపుల యజమానులు ఏదైనా ఇబ్బంది కలిగించినట్లు తన దృష్టికి వస్తే సహించేది లేదని కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. యూరియా 71.865 మెట్రిక్ టన్నులు, డి.ఏ.పీ 15 టన్నులు, ఎస్.ఎస్.పీ 18.1 టన్నులు, ఎం.ఓ.పి 5.8 టన్నులు, కాంప్లెక్స్ 65.6 టన్నులు అందుబాటులో ఉన్నట్లు ఆమె తెలిపారు. రైతులకు కావాల్సిన ఎరువులు నాలుగు అందుబాటులో ఉన్నట్లు చెప్పారు. యూరియా అందుబాటులో లేకపోయిన కొద్ది సమయములో అందిసా-మన్నారు. రైతులు ఎటువంటి ఇబ్బందులు పడకూడదని ఆమె సూచించారు. ఎరువులు కొరత లేకుండా అందుబాటులో ఉంచాలని ఎరువుల షాపుల య-జమానులను ఆమె ఆదేశించారు మోయినాబాద్ మండలంలో ఎరువుల షాపులు కలుపుకొని రైతులకు ఎర-వులు అందుబాటులో ఉండగలిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

# గ్రామాల అభివృద్ధే ప్రభుత్వం లక్ష్యం

- .ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందేలా చూస్తాం
- .ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

**పద్మక్రాంతి, ఆగస్టు 4,(ఇబ్రహీంపట్నం ప్రతినిధి):**



ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలోని అనాజ్ పూర్, గుంతపల్లి,మజీద్ పూర్ గ్రామాలలో దాదాపు రూ.80లక్షలతో నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అనంతరం మాట్లాడుతూ..ప్రతి గ్రామంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని..200 యూనిట్ల లోపు గృహ జ్యోతి అమలు చేస్తున్నామని...అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామని... సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని.. .రైతు బరోసా...రైతు ఋణ మాఫీ అందించామని తెలిపారు. మహిళల కు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచితంగా బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని.. వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని తెలిపారు.

గత ప్రభుత్వం లో అభివృద్ధికి గ్రామాలు నోచుకోలేదని కేవలం గత ప్రభుత్వం కమిషన్లు దండుకోని గ్రామాల అభివృద్ధిని పట్టించుకోలేదని విమర్శించారు.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి రోజు ప్రజల కోసం పని చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధు-సూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ భాస్కర చారి, మాజీ జడ్పిటిసి బింగి దేవదాస్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ గౌడ్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులపై విశ్వాసం పెరిగేలా సేవలు అందిస్తాం.

- కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్.



**కొమరం భీమ్ ఆసిఫాబాద్, ఆగస్టు 4,(పద్మక్రాంతి ప్రతినిధి ):**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదులను, సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుల నుండి ఆర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత సర్కిల్ ఇన్స్పెక్టర్ లతో ఫోన్ లో ద్వారా మాట్లాడి సమస్య స్థితిని పరిష్కారానికి తగిన సూచనలు అందించారు. ప్రజలు నిర్భయంగా మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా, ఎలాంటి పైరవీలు లేకుండా, స్వచ్ఛందంగా పోలీస్ సేవల్ని వినియోగించుకుంటూ,వారి వారి సమస్యలు చట్టప్రకారం పరిష్కరించుకునేలా పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతిభద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పనిచేస్తుందని తెలిపారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కరిస్తున్నామని తెలియజేశారు.

## మృతుడి కుటుంబానికి 5000/- రూపాయలు ఆర్థిక సాయం అందించిన గోలి శ్రీనివాస్ రెడ్డి



**పద్మక్రాంతి, ఆగస్టు 4, (కల్వకుర్తి ప్రతినిధి):**

కల్వకుర్తి మండలనికి చెందిన బండ్ల జంగయ్య అనారోగ్యం తో మృతి చెందారు.స్థానిక బి ఆర్ ఎస్ పార్టీ నాయకులతో ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి తక్షణ ఆర్థిక సాయం 5000/- రూపాయలు స్థానిక %+ూ=% యువసేన నాయకుల ద్వారా మృతుడి కుటుంబానికి అందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు.చీమర్ల మల్లేష్ యాదవ్.కడారి మల్లేష్ యాదవ్.వసంత మల్లేష్.శివకుమార్.శివకృష్ణ.రాము.లక్ష్మీకాంత్.అరవిందు.యాదగిరి.తదితరులు పాల్గొన్నారు.




## రెబ్బెన నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా ఎం సంజయ్

**రెబ్బెన, ఆగస్టు 4, (పద్మక్రాంతి):**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా సంజయ్ సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు.

## సిపిఐ రంగారెడ్డి కార్యవర్గ సభ్యులుగా వడ్ల సత్యనారాయణ

- కౌన్సిల్ సభ్యులుగా సుధాకర్ గౌడ్

**పద్మక్రాంతి ఆసస్టు 05 (చేవేళ్ల, ప్రతినిధి):**



సిపిఐ రంగారెడ్డి కార్యవర్గ సభ్యులుగా వడ్ల సత్యనారాయణ




సిపిఐ రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులుగా సుధాకర్ గౌడ్

సిపిఐ రంగారెడ్డి కార్యవర్గ సభ్యులుగా చేవెళ్ల నియోజకవర్గానికి చెందిన వడ్ల సత్యనారాయణ,జిల్లా కౌన్సిల్ సభ్యులుగా సుధాకర్ గౌడ్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈనెల 2వ తేదీన రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండల కేంద్రంలోని అంజలి దేవి గార్డెన్ లో సిపిఐ రంగారెడ్డి జిల్లా 17వ మహా సభల్లో జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ఎంపికయ్యారు.ఈ మహాసభల్లో సిపిఐ రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైన సిపిఐ రంగారెడ్డి కార్యవర్గ సభ్యులుగా వడ్ల సత్యనారాయణ,కౌన్సిల్ సభ్యులుగా సుధాకర్ గౌడ్ లు మాట్లాడుతూ.... తమపై ఎంతో నమ్మకం నుంచి సిపిఐ కౌన్సిల్ సభ్యులుగా అవకాశం కల్పించిన సిపిఐ జిల్లా కౌన్సిల్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈమహాసభలో చేవెళ్ల నుంచి జిల్లా కౌన్సిల్లో తమకు అవకాశం కల్పించిన సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పర్వతాలు, సిపిఐ రంగారెడ్డి జిల్లా పార్టీ కార్యదర్శి పాలమాకుల జంగయ్య, చేవెళ్ల నియోజకవర్గం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు,బాధ్యులు కె.రామస్వామి,ప్రభు లింగంకు వారు ధన్యవాదాలు తెలిపారు. పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం నిరంతరం పోరాడుతున్న ఎర్రజెండా ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారం జరిగే పోరాటాల్లో తమవంతు కృషి చేస్తామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సిపిఐ ఎర్రజెండా పార్టీ ఇచ్చే పిలుపులు అన్నింటిలో పాల్గొంటూ ప్రజా సమస్యల పరిష్కారంకై పాటు పడతామన్నారు.తమపై పార్టీ పెట్టిన బాధ్యతలను గ్రామాలలో పార్టీని బలోపేతం చేయడం కోసం కృషి చేస్తానని వారు పేర్కొన్నారు.

## సీఎం సహాయనిధి పేద ప్రజలకు వరం లాంటిది

**పద్మక్రాంతి, ఆగస్టు 4 (కల్వకుర్తి ప్రతినిధి):**

రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పేదలకు అందిస్తున్న సీఎం సహాయనిది పేద ప్రజలకు వరంలాంటి గని కంటోన్ పల్లి మాజీ సర్పంచ్ పెద్ది రామకృష్ణ అన్నారు వెల్దండ మండలం పరిధిలోని కంటోన్ పల్లి గ్రామానికి చెందిన.కంఠం అంజమ్మ. పేరిట మంజూరైన రూ.21.500 ల సీఎం సహా నిధి చెక్కును మాజీ సర్పంచ్ రామకృష్ణ లబ్ధిదారులకు సోమవారం అందజేశారు ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో సీఎం సహాయనిధి చెక్కు అందజేసినటు ఆయన పేర్కొన్నారు పేద ప్రజల ఆరోగ్య రక్షణ కోసం తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ సురేందర్.పంచాయతీ కార్యదర్శి ఫయాజ్.తదితరులు ఉన్నారు.



RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

# శిశువు పుట్టగానే తల్లి ముర్రుపాలను తాపించాలి.





■ ఐసిడిఎస్ మహేశ్వరం ప్రాజెక్టు సిడిపిఓ శాంతిశ్రీ.

మహేశ్వరం, ఆగస్టు 4, (పద్మక్రాంతి ప్రతినిధి):

శిశువు పుట్టగానే ముర్రుపాలను తాపించడంతో ఆరోగ్యవంతమైన ఉపయోగాలు ఉంటాయని ఐసిడిఎస్ మహేశ్వరం ప్రాజెక్టు సిడిపిఓ శాంతిశ్రీ తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడ మున్సిపాలిటీలోని రావిర్యాల ఆర్సీఐ అంగన్వాడి కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ.. ముర్రుపాల ప్రాముఖ్యత, ముర్రుపాలను శిశువు పుట్టిన వెంటనే పట్టించటంతో అనేక ప్రయోజనాలు ఉంటాయని వివరించారు. తల్లి పాలు ఇవ్వటం వలన తల్లి యొక్క శరీర ఆకృతి చెడిపోతుందనే అపోహలు తల్లులు వదులుకోవాలని సూచించారు. తల్లి మొదటి ముర్రుపాలు బిడ్డకు మొదటి టీకా లాగా పని చేస్తుందని చెప్పారు.

తల్లులు పాలు ఇవ్వటం వలన గర్భాశయ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్ వంటి అనారోగ్యాలు, పిల్లలకు చర్మ సంబదిత వ్యాధులు, వినికిడి లోపం, మానసిక ఎదుగుదల లోపం వంటివి దరి చేరకుండా ఉంటాయని తెలిపారు.

6 నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. 6 నెలలు నిండిన పిల్లలకు అనుబంధ ఆహారం యొక్క ప్రాముకృతను కూడ వివరించారు. ఈ కార్యక్రమంలో సుపర్వైజర్ విద్యావతి, ఉపాధ్యాయులు ప్రమీల, జంగయ్య, వార్డ్ ఆఫీసర్ గిరీష్, పిహెచ్ఎన్. సత్యాదేవి, ఏఎన్ఎం. విజయశ్రీ, అంగన్వాడి టీచర్స్ జగదాంబ, ఆశ వర్కర్లు, తల్లులు పాల్గొన్నారు.

# బాల్యం యాదిలో అత్తాపూర్ జెడ్పిహెచ్ఎస్ పూర్వ విద్యార్థులు

■ ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

■ చదువుకున్న పాఠశాలకు ఆర్థిక సాయం అందజేసిన పూర్వ విద్యార్థి డిప్యూటీ తహసీల్దార్ రామకృష్ణ

పద్మక్రాంతి ఆసస్టు 04 ( రాజేంద్రనగర్, ప్రతినిధి):




రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని అత్తాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2001-2002 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు సమ్మేళనం ఘనంగా జరిగింది.బాల్యం యాదిలో అత్తాపూర్ జెడ్పిహెచ్ఎస్ పూర్వ విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఈ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి హాజరయ్యారు. ఆనాటి పాఠశాల ఆవరణం,బాల్యం గుర్తులను, అపూర్వ స్మృతులను, చిలిపి చేష్టలను పూర్వ విద్యార్థులు గుర్తు చేసుకున్నారు. ఇదే పాఠశాల యందు విద్యనిభ్యసించి ప్రస్తుతం డిప్యూటీ తహసిల్దారుగా పనిచేస్తున్న రామకృష్ణ పాఠశాలకు ఆర్థిక సాయం అందజేసి కృతజ్ఞత చాటుకున్నారు.పదవ తరగతి చదువుకున్న అలనాటి విద్యార్థులు ఒక్కొక్కరు ఒక్కో వ్యాపారాలు, ఉద్యోగాలలో స్థిరపడ్డారు. ఈ పాఠశాల యందు గత 23 ఏండ్ల తరువాత స-ుమారు 60 మంది పూర్వ విద్యార్థులు కలుసుకొని ఈఆత్మీయ సమ్మేళనం ఆనాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు.విద్యార్థులు అప్పటి గురువులను ఆహ్వానించి వారిని ఘనంగా సత్కరించుకున్నారు. గురువులకు పాదాభివందనం చేసి వారి గురుభక్తిని చాటుకున్నారు. స్నేహితుల దినోత్సవం రోజే పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో కలుసుకున్న విద్యార్థులు అప్పటి జ్ఞాపకాలను, తెలియక చేసిన తుంటరి పనులను గుర్తు చేసుకుంటూ ఆహ్లాదంగా గడిపారు. సమ్మేళనం అంటే ఒక చోట దిగే ఫోటో మాత్రమే కాదని.. ఒక స్నేహితునికి మన అవసరాన్ని నమ్మకాన్ని నిలబెట్టుకునేలా ఉండాలని పూర్వ విద్యార్థి బ్యాగరి రాజు అన్న మాటలు స్నేహితులందరిలో చైతన్యం నింపాయి. స్నేహితుల దినోత్సవం రోజున జరిగిన ఈ ఆత్మీయ సమ్మేళనం ఇప్పటికీ గుర్తుండిపోవాలని అందరూ ఆకాంక్షించారు. ఆనాటి జ్ఞాపకాలను ఒక్కసారిగా యాది చేసుకొని ఎలా ఉన్నారు బాగున్నారా అని ఒకరికొకరు హత్తుకొని ఒకరిని ఒకరు మరొకసారి కొత్తగా పరిచయం చేసుకోవడం చూసి పలువురు విద్యార్థులు ఆనంద భాష్పాలు కురిపించడం. పలువురిని కంటతడి పెట్టించింది. పూర్వ విద్యార్థి బేగరి రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ హెచ్ఎంగా పనిచేసినటువంటి రేవతి మాట్లాడుతూ.. ఆనాటి మా పూర్వ విద్యార్థులు ఈనాడు వారి మాటలు వింటుంటే భవిష్యత్తులో జ్ఞానం ఎవరి సొత్తు కాదని మీరు మీ పిల్లల్ని మంచిగా చదువుపించాలని అందరికీ హిత బోధ చేశారు. ఉపాధ్యాయురాలు భరత లక్ష్మి మాట్లాడుతూ.. మీ ఎదుగుదలే మాకు ఆనందమని అన్నారు. ఆ రోజుల్లో విద్యార్థిగా ఉన్నవారు ఈరోజు ఉన్నత స్థాయిలో ఉన్నారంటే మేము మీ తల్లిదండ్రుల కంటే ఎక్కువగా సంతోషిస్తున్నామని ఉపాధ్యాయులు అన్నారు. ఉపాధ్యాయులు కృష్ణ మాట్లాడుతూ.. నేటి సమాజంలో మా విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉండాలని కోరుకుంటామని, ఆ దిశగా మీరందరూ చిన్ననాటి జ్ఞాపకాలు యాది చేసుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఐలయ్య, శ్రీనివాస్, సాగర్ శ్రీనివాస్, పూర్వ విద్యార్థులు రామ్ రెడ్డి, బాలకృష్ణ, లక్ష్మీనారాయణ, ఉప తాసిల్దార్ రామకృష్ణ, శ్యామసుందర్ రెడ్డి, విజయ్ గౌడ్, ప్రకాష్, రవీందర్ రెడ్డి, శేఖర్ రావు, శ్రీనివాస్ రెడ్డి, అశ్విన్ రాజ్, సంతోష్, మహిపాల్, యాదగిరి, వాసీమ్,సురేష్, ఎస్ బాలకృష్ణ, సుధాకర్ రెడ్డి, సంతోష్, ఏ రవి కుమార్, ఆర్ శ్యామ్ సుందర్ రెడ్డి, యం శ్యామ్ సుందర్ రెడ్డి,నవీన్, దత్తాత్రేయ, విద్యాసాగర్, అరవింద,ప్రసన్న, కవిత, రజిని, లలిత, శ్రీలత రెడ్డి, స్వప్న రెడ్డి,లక్ష్మి, నాగలక్ష్మి, సుజాత, రాధ కుమారి,స్వప్న చారి, మాధవి రెడ్డి పారిజాత, స్వప్న, వరలక్ష్మి, కల్పన, భాగ్యలక్ష్మి, హాజీ నీసా బేగం, మెరునిషా బేగం, విజవ్ లక్ష్మి, భాను శ్రీ, పారిజాత, సంగీత గౌడ్, సుజాత రెడ్డి, సరిత, అనురాధా తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణ ఆరోగ్యం...సుంకిరెడ్డి లక్ష్యం,





■ మీ ఆరోగ్యం - మా బాధ్యత ప్రతి గ్రామానికి

■ సుంకిరెడ్డి మొబైల్ హెల్త్ క్యాంప్,

పద్మక్రాంతి, ఆగస్టు 04, తలకొండపల్లి

కల్వకుర్తి నియోజకవర్గంలోని ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య సేవలు,ఉచితంగా అందించాలని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు.గ్రామ గ్రామాన ఏర్పాటు చేయనున్న సుంకిరెడ్డి మొబైల్ హెల్త్ క్యాంప్ లను ఉద్దేశించి నియోజకవర్గ ప్రాంత మీడియా మిత్రులతో వెల్దండ మరియు ఆమనగల్ పట్టణ కేంద్రాలలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయాల్లో ఏర్పాటు చేశారు. మీడియా సమావేశానికి హాజరైన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి. మాట్లాడుతూ మా ఐక్యత ఫౌండేషన్ యొక్క ముఖ్య లక్ష్యం నియోజకవర్గ వ్యాప్తంగా విద్య వైద్యం ఉపాధి,రంగాలలో ప్రతి కుటుంబానికి అండగా ఉండాలనే ధృడ సంకల్పంతో ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు మా సంకల్పం ప్రతి గ్రామానికి ప్రతి కుటుంబానికి ప్రాథమిక వైద్యసేవలు ఉచితంగా అందుబాటులో ఉంచి ఆరోగ్యవంతమైన నియోజకవర్గంగా చూడాలనే ప్రయత్నం చేస్తున్నానని తెలియజేశారు. మేము ఏర్పాటు చేస్తున్న సుంకిరెడ్డి మొబైల్ హెల్త్ క్యాంపులను వన్ మెడి హబ్ అనే ప్రముఖ సంస్థతో కలిసి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.ఈ సుంకిరెడ్డి మొబైల్ హెల్త్ క్లినిక్ యొక్క ముఖ్య ఉద్దేశ్యాలు ప్రతి గ్రామానికి ప్రతి కుటుంబానికి ఉచిత ప్రాథమిక వైద్యసేవలను అందించడం జరుగుతుందని తెలిపారు. పెద్ద పెద్ద వ్యాధులను ముందుగా గుర్తించి వాటిని అడ్డుకునే సూచనలు సలహాలు తెలియజేశారు ప్రతి మారుమూల గ్రామంలో కూడా ఆరోగ్యం పై అవగాహన కల్పించి వారిని చైతన్య పరచడం సుంకిరెడ్డి మొబైల్ హెల్త్ క్యాంప్ లక్ష్యంగా తెలిపారు ముఖ్యంగా ఆధునాతన టెక్నాలజీ తో రూపొందించిన వన్ మెడి హబ్ మొబైల్ క్లినిక్ ద్వారా ఒక గంటలో 150 పైగా పరీక్షలు నిర్వహించే సామర్థ్యంతో డిజైన్ చేయడం జరుగుతుంది ముఖ్యంగా ఆరోగ్యానికి సంబంధించిన పరీక్షలు చాలా ఖర్చుతో కూడుకున్న ప్రక్రియ అని ఖర్చుకి వెనకడుగు వేస్తూ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్న మారుమూల గ్రామ ప్రజలకు దృష్టిలో ఉంచుకొని ఈ కార్యక్రమంతో ముందుకు వెళుతున్నామని తెలిపారు ముఖ్యంగా లివర్ కి సంబంధించి బిలురుబిన్ కిడ్నీలకు సంబంధించి క్రియాటిన్ గుండెకు సంబంధించి కొలెస్ట్రాల్ మరియు కాల్షియం యూరియా షుగర్ మొదలగు టెస్ట్ లను ఉచితంగా మారుమూల గ్రామాల ప్రజలకు అందించి వారికి అవగాహన కల్పించడం ముఖ్య లక్ష్యం అని తెలియజేశారు మెడికల్ క్యాంప్ మా మొదటి క్యాంప్ ఆమనగల్ మండలం మేడిగడ్డ తండాలో ఈనెల 6వ తారీఖు బుధవారం రోజున ప్రారంభించబోతున్నామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో,వన్ మెడి హబ్ ఫౌండర్ సంతోష్ కుమార్,ఆమనగల్ మాజీ మండల అధ్యక్షులు మండ్లి రాములు,మాజీ సర్పంచ్,రచ్చ,శ్రీరాములు,పంతుల నాయక్,దశరథ్ నాయక్,లాలు నాయక్ మాజీ ఉపసర్పంచ్ మల్లేష్ నాయక్,యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు అభినవ్ రెడ్డి,యు-వజన నాయకులు దుడ్డు కృష్ణ యాదవ్ లతో పాటు,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కార్యకర్తల కుటుంబాలలో ఆడపిల్లల పెండ్లికి
# ఆర్థికంగా ఆదుకుంటా



పద్మక్రాంతి, ఆగస్టు 4, ( సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ):



కార్యకర్తల కుటుంబాలలో ఆడపిల్లల పెండ్లికి ఆర్థికంగా ఆదుకుంటానని టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. సంగారెడ్డి లోని వెంకటేశ్వర గార్డెన్ లో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సమావేశంలో జగ్గారెడ్డి పాల్గొని మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయి. మనం ఈ విడత తో పాటు మరో అయిదేళ్లు కూడా అధికారంలో ఉండబోతున్నామని తెలిపారు. నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్నింటిలో మన పార్టీ అభ్యర్థులే విజయంసాధించాలని సూచించారు. నా కూతురు వివాహానికి ఆహ్వానం అందిన వారు, అందని వారు అందరూ రావాలని.. నూతన దంపతులను ఆశీర్వదించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోపాటు పలువురు మంత్రులు, ప్రముఖులుకూడా నా కుమార్తె వివాహానికి హాజరవుతారని చెప్పారు. కార్యకర్తలకు అన్నివేళలా అందుబాటులో ఉంటా. మన కార్యకర్తలు, వారి కుటుంబాలు అందరూ బాగుండాలి. ఎవరికి క్యాన్సర్ సమస్య ఉన్నా నేను ఆదుకుంటాను. కార్యకర్తల కుటుంబాల్లో ఆడపిల్లల పెండ్లికి ఆర్థికంగా ఆదుకుంటాను అని జగ్గారెడ్డి అన్నారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

■ నార్సింగి పురపాలక సంఘం స్పెషల్ ఆఫీసర్ హరి రతన్

■ ఎం జి ఐ టి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చంద్రమోహన్ రెడ్డి



పద్మక్రాంతి ఆసస్టు 04 ( రాజేంద్రనగర్, ప్రతినిధి):

వాతావరణ కాలుష్యాన్ని పరిరక్షించుకునేందుకు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మొక్కలు నాటాలని మహాత్మా గాంధీ ఇనిస్ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంజిఐటి) ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చంద్రమోహన్ రెడ్డి అన్నారు. సోమవారం నార్సింగి పురపాలక సంఘం కమిషనర్ ఆదేశాల మేరకు 100 రోజుల ప్రణాళికలో భాగంగా ఎం.జి.ఐ.టి కాలేజీలో వనమహోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన నార్సింగి పురపాలక సంఘం స్పెషల్ ఆఫీసర్ హరిరతన్, ఎంజిఐటి కళాశాల ప్రిన్సిపాల్ జి. చంద్రమోహన్ రెడ్డి తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... పచ్చని చెట్లు ప్రగతికి మెట్లని విద్యార్థులు చెట్లను నాటడాన్ని అలవార్చుకోవాలన్నారు. పచ్చదనాన్ని పరిరక్షించినప్పుడే వాతావరణం కాలుష్య కూరల నుంచి కాపాడుకోగలుగుతామన్నారు. మొక్కలను నాటడమే కాకుండా వాటిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత కూడా తీసుకోవాలన్నారు. చెట్లు బాగా పెంచితేనే వర్షాలు బాగా కురిసి పంటలు బాగా పండుతాయన్నారు. ఈ కార్యక్రమంలో నార్సింగి పురపాలక సంఘం డిప్యూటి ఈ ఈ నరేష్, మరియు ఏఈ శ్రీనివాస్, ఎన్ సీసీ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ బాల్ రెడ్డి, ప్రొఫెసర్ చందర్ రావు, వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది కళాశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థినీలు పాల్గొన్నారు.

# కలెక్టర్ కు సన్మానం చేసిన కాంగ్రెస్ నేతలు.

■ ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు విశ్వ ప్రసాద్ రావు.

■ ఆసిఫాబాద్ జిల్లా మాజీ ఎమ్మెల్యే అత్రం సక్కు



కొమరం భీమ్ ఆసిఫాబాద్, ఆగస్టు 4,(పద్మక్రాంతి ప్రతినిధి):

సంపూర్ణత అభయాన్ లో ఉత్తమ ప్రదర్శనకు రాష్ట్ర గవర్నర్ చేతుల మీదగా పురస్కారం అందుకున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే ను సోమవారం ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు విశ్వ ప్రసాద్ రావు, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చరణ్, ఎన్ ఎన్ యు ఐ అధ్యక్షుడు జమీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ లో చేరిన బిఆర్ఎస్ కార్యకర్తలు.

■ జడ్చర్ల ఎమ్మెల్యే సమక్షంలో చేరిక.

పద్మక్రాంతి,ఆగస్టు 04, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్ :

నవాబ్ పేట్ మండలానికి చెందిన కారూరు, కుచూర్ గ్రామాల నుంచి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సోమవారం జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్తగా పార్టీలో చేరిన కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలోకి వచ్చిన కొత్త కార్యకర్తలు మాట్లాడుతూ.. పార్టీ పాలన విధానాలు, ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అభివృద్ధి కార్యక్రమాలు చూసి ప్రభావితమై, ప్రజాసేవలో భాగస్వామ్యం కావాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

# సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల లో విద్యార్థుల అస్వస్థత







**రెబ్బెన, ఆగస్టు 4, (పద్మక్రాంతి):**

రెబ్బెన సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల( బాలిక) లో ముగ్గురు విద్యార్థులు ఆదివారం రాత్రి కొంత అస్వస్థకు గురి కావడంతో వారిని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లగా, అక్కడ సిబ్బంది ఇద్దరమ్మాయిలను మంచిర్యాల ఆసుపత్రికి తీసుకెళ్లమని సూచించడం జరిగిందన్నారు. ఒక అమ్మాయి ప్రాథమిక చికిత్స అనంతరం తమ ఇంటికి వెళ్లి, తిరిగి ఈరోజు పాఠశాలకు రావడం జరిగిందన్నారు. ఇద్దరమ్మాయిలతో ఒక అమ్మాయికి కొంతకాలంగా అస్తమా ఉండడంతో ప్రభుత్వ ఆసుపత్రి కి రెఫర్ చేయడం జరిగిందని, మరో అమ్మాయి కూడా కొంత అనారోగ్యంతో ఉండడంతో పంపించడం జరిగిందన్నారు. ప్రస్తుతం వారు ఆరోగ్యం బాగానే ఉందని, వైద్యులు సూచించారని అన్నారు. అయితే సామాజిక మాధ్యమాల్లో మాత్రం కొంతమంది ఆహారము, నీటి కలుషితం వల్ల విద్యార్థుల అస్వస్థకు గురయ్యారని ప్రచారం చేస్తున్నారని, ఇందులో ఎంత మాత్రం వాస్తవం లేదని, దయచేసి ఇటువంటి వదంతాలు ఎవరు నమ్మవద్దని విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాల ప్రిన్సిపల్ ఆత్రం చైతన్య విజ్ఞప్తి చేశారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

- ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా రూ 3000/-అందజేత



**పద్మక్రాంతి, ఆగష్టు 04, తలకొండపల్లి**

తలకొండపల్లి మండలం చౌదర్ పల్లి గ్రామంలో బీఆర్ఎస్ గ్రామ ఉపాధ్యక్షులు కాలే బాల్ జంగయ్య తండ్రి ఆదివారం కాలే దేశం రామయ్య(85) వృద్ధాప్యంతో మరణించారు.సోమవారం ఉదయం విషయం తెలుసుకున్న చౌదర్ పల్లి గ్రామ మాజీ సర్పంచ్ చంద్రయ్య,మాజీ ఎంపిటిసి పెంటమ్మ,మాడుగుల రామస్వామి,బీఆర్ఎస్ నాయకులతో కలిసి మృతునికి నివాళులర్పించారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.ఉప్పలచారిటాబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సహకారంతో మృతుని దహన సంస్కారాల నిమిత్తం రూ,3000/-కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో బారాస గ్రామ అధ్యక్షులు దుడ్డు మల్లేష్ నాయకులు దుడ్డు మల్లయ్య రామచంద్రయ్య దుడ్డు స్వామి,కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు, విద్యార్థులకు తప్పనిసరిగా అల్బెండజోల్ మాత్రలు వేయించాలి.





- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి.

**రంగారెడ్డి జిల్లా, ఆగస్టు 4, (పద్మక్రాంతి ప్రతినిధి):**

సంవత్సరం నుంచి 19 సంవత్సరాల మధ్య వయస్సున్న పిల్లలకు, విద్యార్థులకు తప్పనిసరిగా అల్బెండజోల్ మాత్రలు వేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో డీ- వార్మింగ్ డే (జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం) సందర్భంగా కలెక్టర్ జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు, అంగన్‌వాడీలు, జూనియర్ కళాశాలలు, సంక్షేమ హాస్టళ్ల ప్రిన్సిపాళ్లు ఈ నెల 11న అల్బెండజోల్ మాత్రలు వేయడానికి, ప్రతి విద్యార్థికి మాత్రలు వేసేలా చూసుకోవడానికి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని ఆయన అన్నారు. గత సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా ఈ కార్యక్రమాన్ని వంద శాతం విజయవంతం చేయాలని ఆయన సూచించారు. అనంతరం కలెక్టర్ అల్బెండజోల్ మాత్రలు వేసుకుని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. అల్బెండజోల్ మాత్రలు తీసుకోవడం వల్ల పిల్లలకు ఎటువంటి దుష్ప్రభావాలు ఉండవని, మట్టి, గడ్డిలో పాదరక్షలు లేకుండా ఆడటం వల్ల శరీరంలోకి నులి పురుగులు ప్రవేశించి కడుపు నొప్పి, రక్తహీనత, వాంతులు, బరువు తగ్గడం, ఆకలి వేయకపోవటం, అలసట వంటి సమస్యలు వస్తాయని అన్నారు. చిన్నారులకు పిల్లలకు సిరప్, 2-3 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు పూర్తి మాత్రలు అందిస్తామని, దీని కోసం సంబంధిత పాఠశాలల్లో సైన్స్ టీచర్లను నోడల్ ఆఫీసర్లుగా నియమిస్తామని ఆయన వివరించారు. జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, డీఆర్ ఓ సంగీత, డిఆర్‌డిఎ పిడి శ్రీలత, డిపిఓ సురేష్ మోహన్, డిఇఓ సుశీందర్ రావు, ఇతర జిల్లా అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

# బాధ్యతలు స్వీకరించిన అదనపు కలెక్టర్ కె. చంద్రా రెడ్డి.

**రంగారెడ్డి జిల్లా, ఆగస్టు 4 (పద్మక్రాంతి ప్రతినిధి):**



రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ గా (రెవెన్యూ) కె. చంద్రారెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. కొంగరకలాన్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని తన చాంబర్ కు చేరుకుని బాధ్యతలు చేపట్టారు.

ఈ సందర్భంగా కలెక్టరేట్ ఏఓ సునీల్ కుమార్ అదనపు కలెక్టర్ కు స్వాగతం పలికి పరిచయం చేసుకున్నారు. రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ గా గతంలో అదనపు కలెక్టర్ గా పని చేసిన ఎం. వి. భూపాల్ రెడ్డి ఏసీబీ కేసులో అరెస్ట్ కావడంతో అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ గారికి ఇన్ చార్జి బాధ్యతలు అప్పగించడం జరిగినది. ప్రస్తుతం ప్రతిమా సింగ్ మెటర్నిటీ సెలవులో వెళ్లడంతో ప్రభుత్వం హెచ్ఎండీఏ బుద్ధపూర్ణిమ ప్రాజెక్టు ఓఎస్డీగా పనిచేస్తున్న కె.చంద్రారెడ్డిని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ గా ప్రభుత్వం ఇటీవలే బదిలీ చేసింది. ఈ మేరకు అదనపు కలెక్టర్ కె. చంద్రారెడ్డి సోమవారం ఇక్కడికి చేరుకుని బాధ్యతలు స్వీకరించారు.



# రంగారెడ్డి జిల్లా ప్రజావాణిలో 82 ఫిర్యాదులు.





**రంగారెడ్డి జిల్లా, ఆగస్టు 4 (పద్మక్రాంతి ప్రతినిధి):**

ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా తమ సమస్యలు తెలపడానికి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, డీఆర్ఓ సంగీతతో కలిసి స్వీకరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా అధికారులు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సత్వరమే స్పందించి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.

అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం (82) ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. వాటిలో రెవెన్యూ శాఖ 57, ఇతర శాఖలకు 25, మొత్తం 82 దరఖస్తులు అందాయన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి జిల్లా అధికారులతో మాట్లాడుతూ.. హాస్టల్స్ , పాఠశాల విద్యార్థులకు అందించే ఆహారాన్ని తయారు చేసే చోటు, వంటగది పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండా అధికారులు పని చేయాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు,కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ సోమవారం నాగారం మండల కేంద్రంలో

# ప్రజా సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్ డే

- తహసిల్దార్ హరికిశోర్ శర్మ




**నాగారం, ఆగస్టు 4 తుంగతుర్తి (పద్మక్రాంతి ప్రతినిధి) :**

ప్రజా సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ హరికిషోర్ శర్మ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో నిర్వహించే గ్రీవెన్స్ డే ను ప్రజలకు అందుబాటులోకి ఉండే విధంగా నాగారం మండల కేంద్రం లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రీవెన్స్ డే ప్రతీ సోమవారం ఉదయం 10:30 నుండి 1:00 వరకు అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉంటారని అన్నారు. సమస్యలు ఉన్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఎంపిడిఓ మారయ్య, ఏ ఓ కృష్ణ కాంత్, ఎం ఈ ఓ ప్రభాకర్, ఆర్ డబ్ల్యు ఎస్ ఏ ఈ ఈ చందన, ఇరిగేషన్ ఏ ఈ ఈ హారిక,నవీన్ , ఐకేపీ సి సి జి.గిరి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర యువతకు ఉపాధి అవకాశాల కోసం

# డిఈఈటి సద్వినియోగం చేసుకోవాలి.

## రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి.

**రంగా రెడ్డి జిల్లా, ఆగస్టు 4 (పద్మక్రాంతి ప్రతినిధి):**




రాష్ట్ర యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి పరిశ్రమలు, వాణిజ్య శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ (డిఈఈటి) ని ప్రారంభించిందని, యువత దీనిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు.

సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కలెక్టర్ డిఈఈటి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆతరువాత రాష్ట్రంలోని ప్రైవేట్ సంస్థలలో నిరుద్యోగ యువతకు నిరంతర ఉపాధి కల్పించడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ద్వారా ఆధారితమైన డిఈఈటి వెబ్‌సైట్‌ను గత సంవత్సరం డిసెంబర్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రారంభించారని ఆయన అన్నారు. నిరుద్యోగులు ఈ వెబ్‌సైట్‌లో ఉచితంగా నమోదు చేసుకోవచ్చని,డిఈఈటి రిజిస్ట్రేషన్ ప్రక్రియలో భాగంగా, వారు విద్యా అర్హతలు, నైపుణ్యాలు వంటి ప్రాథమిక సమాచారంతో వారి ప్రొఫైల్‌లను పూర్తి చేయాల్సి ఉంటుందని కలెక్టర్ వివరించారు.

దరఖాస్తు ప్రక్రియ పూర్తి చేసిన నిరుద్యోగ యువతకు వారి నైపుణ్యాలు, విద్యా అర్హతలు, నివాస ప్రాంతం మొదలైన వాటి ఆధారంగా ఉద్యోగ సమాచారం అందించబడుతుందని, తయారీ, ఐటీ, ఫార్మా, వ్యవసాయ యజమానులు (యజమానులు) ఈ ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లో నమోదు చేసుకుని, అవసరమైన నైపుణ్యాలు, అనుభవం, అర్హతలను తెలియజేస్తూ ఉద్యోగ సమాచారాన్ని అందిస్తారని కలెక్టర్ వివరించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారంగా పనిచేసే ఈ డిజిటల్ ప్లాట్‌ఫామ్ నిరుద్యోగులకు, ఉద్యోగస్థులకు మధ్య ప్రధాన వారధిగా పనిచేస్తుందని, యువత కోరుకునే నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి వివిధ నైపుణ్య శిక్షణ సంస్థలు అందించే కోర్సుల సమాచారాన్ని కూడా అందిస్తుందని ఆయన అన్నారు. ప్రస్తుతం ఐఐటీలు, పాలిటెక్నిక్‌లు, డిగ్రీలలో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన శిక్షణ, వాటిని పూర్తి చేసిన వారికి శిక్షణా కోర్సుల గురించి కూడా ఇది సమాచారాన్ని అందిస్తుందని ఆయన అన్నారు. ప్రైవేట్ రంగంలో నిరంతర ఉపాధి లక్ష్యంగా ప్రారంభించిన ఈ డీఈఈటీలో వెంటనే నమోదు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, డిఆర్ఓ సంగీత, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా తల్లి పాల వారోత్సవాలు




**పద్మక్రాంతి, ఆగస్టు 4,(ఇబ్రహీంపట్నం ప్రతినిధి):**

ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఇబ్రహీంపట్నం సిడిపిఓ వినీతా దేవి ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం కేంద్రంలోని అంగన్వాడి సెంటర్ లో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిడిపిఓ హాజరై మాట్లాడుతూ..శిశువు పుట్టగానే ముర్రుపాలను తాపించడంతో ఆరోగ్యవంతమైన ఉపయోగాలు ఉంటాయని,తల్లి పాలు ఇవ్వటం వలన తల్లి యొక్క శరీర ఆకృతి చెడిపోతుందనే అపోహలు తల్లులు వదులుకోవాలని సూచించారు.తల్లి మొదటి ముర్రుపాలు బిడ్డకు మొదటి టీకా లాగా పని చేస్తుందని చెప్పారు.తల్లులు పాలు ఇవ్వటం వలన గర్భాశయ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్ వంటి అనారోగ్యాలు, పిల్లలకు చర్మ సంబదిత వ్యాధులు, వినికిడి లోపం, మానసిక ఎదుగుదల లోపం వంటివి దరి చేరకుండా ఉంటాయని తెలిపారు.6నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పల్లవి, అంగన్వాడి టీచర్స్ విజయలక్ష్మి, బాలమణి,తల్లులు ,పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాల వెలుగులోకి) తెలుగు దినపత్రిక

## హన్వాడ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ.

- జిల్లా ఎస్పీ ఐపీఎస్ డి. జానకి.



**పద్మక్రాంతి, ఆగస్టు 4, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/మిడ్జిల్ :**

మహబూబ్ నగర్ జిల్లాలో పోలీస్ సేవల ప్రమాణాలను హన్వాడ పోలీస్ స్టేష-న్‌ను జిల్లా ఎస్పీ. ఐపీఎస్ డి. జానకి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలో ఫిర్యాదు రిజిస్టర్‌లు, కేసుల దర్యాప్తు పురోగతి, స్టేషన్ రికార్డుల నిర్వహణ, సీసీ కెమెరాల పనితీరు, ఆయుధాల భద్రత, మేనువల్, డిజిటల్ రికార్డుల పరిశుభ్రత, ఇతర స్టేషనరీ అంశాలపై సమగ్రంగా పరిశీలించారు.

ఎస్పీ పోలీస్ సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశమై, వారి బాధ్యతల నిర్వహణ, డ్యూటీ నిబద్ధత, పౌరులతో శుభ్రతా సంభాషణ, మహిళా భద్రత, రాత్రి గస్తీ విధులు, మానవత్వ పరమైన వైఖరిపై సూచనలు, మార్గనిర్దేశనలు చేశారు. ప్రజల విశ్వాసం పోలీసు వ్యవస్థపై నిలవాలంటే ప్రతీ కానిస్టేబుల్, ఎస్ఐ స్థాయి నుండి పై అధికారుల వరకు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎస్పీ స్పష్టంగా తెలియజేశారు. ప్రజల సమస్యలపై స్పందన త్వరగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## అమ్మ ప్రేమకు తొలి బహుమతి తల్లిపాలే.

### మహబూబ్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మాధవి.



**పద్మక్రాంతి, ఆగస్టు 4, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్ :**

అమ్మ ప్రేమకు తొలి బహుమతి తల్లిపాలేనని మహబూబ్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మాధవి తెలిపారు. ప్రపంచ తల్లి పాల వారోత్సవాల సందర్భంగా ఆసుపత్రి సిబ్బంది, నర్సింగ్ కళాశాల సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలకు తల్లిపాల విశిష్టత గురించి వివరించారు. తల్లిపాలు తాగిన వారికి అమృతం అవసరం లేదన్నారు.

శిశువుకు మొదటి ఆరు నెలలు పూర్తిగా ఆహారం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలన్నారు. తల్లిపాలలో ఉ ండే యాంటీ బాడీస్ బిడ్డకి ఎటువంటి ఇన్ఫెక్షన్లు రాకుండా కాపాడుతాయని చెప్పారు. తల్లిపాలలో ఉండే డిహెచ్ఏ, ఏఆర్ఏ వంటి ఫ్యాటీ ఆసిడ్లు మెదడు అభివృద్ధికి దోహదపడుతాయని సూచించారు.

తల్లిపాల ద్వారా తల్లి బిడ్డల మధ్య అనుబంధం మెరుగవుతుందని, పాలు ఇవ్వడం ద్వారా తల్లికి రొమ్ము క్యాన్సర్, గర్భాశయ సంబంధిత సమస్యలు రాకుండా ఉంటాయన్నారు.

తల్లిపాలు ఇవ్వడం ద్వారా బిడ్డకి మానసిక ధైర్యం, భద్రతా భావన కలిగిస్తాయని తెలిపారు.

తల్లిపాల స్వీకరించిన శిశువుల్లో ఉండే బలమే దేశ భవిష్యత్తును కల్పిస్తాయని చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఓబీజీ హెూదా డాక్టర్ ప్రసన్న లక్ష్మి, అసోసియేట్ ప్రొఫెసర్ ఆశాజ్యోతి, పీడియాట్రిక్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రంజిత్ కుమార్, సీడీపీఓ రాధిక, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ ప్రేరణ, అసిస్టెంట్ ప్రొఫెసర్ సునీత, ధాత్రి మిల్క్ బ్యాంక్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రం-మేష్, హెల్త్ ఇన్స్పెక్టర్ గౌస్, వెంకటేశ్వర్లు, ప్రవీణ్, మక్సోద్, మిల్క్ బ్యాంక్ సిబ్బంది శశికళ, సుమలత, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## అప్పుడే పుట్టిన శిశువుకు మర్రిపాలు తాగించాలి






- **బండ్లగూడ అంగన్ వాడి టీచర్ వి.నాగలక్ష్మి**

**పద్మక్రాంతి ఆగస్టు 04 (రాజేంద్రనగర్, ప్రతినిధి):**

అప్పుడే పుట్టిన శిశువుకు తప్పనిసరిగా మర్రు పాలు తాగించాలని అప్పుడే శిశువు చురుకుగా ఉ షారుగా ఉంటుందని బండ్లగూడ అంగన్ వాడి కేంద్రం 2 టీచర్ వి.నాగలక్ష్మి అన్నారు. ఇంటిగ్రేటెడ్ చిల్డ్రన్స్ డెవలప్మెంట్ సొసైటీ శేరిలింగంపల్లి ప్రాజెక్ట్ కిస్మత్ పూర్ సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రం 2 ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా అంగన్వాడి కేంద్రం నుంచి బండ్లగూడ బస్ స్టాప్ వరకు ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా నాగలక్ష్మి మాట్లాడుతూ.... అమృతం లాంటి తల్లి పాలు తాగిన బిడ్డకు ఎలాంటి వ్యాధులకు గురికాకుండా తల్లీ,బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందన్నారు. శిశువుకు మొదటి టీకా ముర్రుపాలు అని, ముర్రుపాలు తాగిన బిడ్డ ఎదుగుదల బాగా ఉంటుందన్నారు. శిశువుకు తల్లి పాలు ఎప్పుడైనా ఎక్కడైనా తాగించవచ్చని తల్లిపాలు ఇచ్చే ముందు బ్రెస్ట్ శుభ్రం చేసుకుని తల్లిపాలు పడితే బ్రెస్ట్ క్యాన్సర్ రాదన్నారు. ముర్రుపాలు ఎల్లో కలర్ లో జిగటగా ఉంటాయని, తల్లిపాలు వల్ల కలిగే లాభాలను వివరిస్తూ డబ్బా పాలు తాగించవద్దని బాలింతలకు ఆమె సూచించారు. శిశువుకు డబ్బా పాలు తాపిస్తే కల్తీ వాటర్ వల్ల వాంతులు, విరోచనాలు, బిడ్డ ఎదుగుదల కుంటుపడుతుందని, బరువు తగ్గడం లాంటి సమస్యలు తలెత్తుతాయన్నారు. అందుకే తప్పనిసరిగా శిశువులకు ఆరు నెలల పాటు తల్లిపాలు తాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ విజయ గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జడ్చర్ల మార్కెట్ యార్డ్ అభివృద్ధికి రూ. 1.75 కోట్ల నిధులు మంజూరు.

- జడ్చర్ల ఎమ్మెల్యే కు ధన్యవాదాలు తెలిపిన అధికారులు.

**పద్మక్రాంతి, ఆగస్టు 4, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/మిడ్జిల్ :**




జడ్చర్ల వ్యవసాయ మార్కెట్ యార్డ్ అభివృద్ధిలో భాగంగా గాల్వాలూమ్ షీట్ రూఫింగ్ కవర్డ్ షెడ్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 1.75 కోట్ల నిధులను మంజూరు చేసిందని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ప్రత్యేక కృషి చేసినట్లు అధికారులు తెలిపారు. ఈనూతన కవర్ షెడ్ నిర్మాణం ద్వారా రైతులకు వర్షాలు, ఎండల సమయంలో కూడా మద్దతు ధరపై ధాన్యం అమ్మే అవకాశాలు మెరుగవుతాయని మార్కెట్ యార్డ్ సిబ్బంది తెలిపారు. మార్కెట్ యార్డ్ పరిధిలో వృద్ధి చెందుతున్న వ్యవసాయ లావాదేవీలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్మాణం కీలకంగా మారనుందన్నారు. బాదేపల్లి చైర్ పర్సన్ తంగేళ్ల జ్యోతి, కార్యవర్గం సభ్యులు, రైతులు, మార్కెట్ యార్డ్ ఉద్యోగులు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## తిరుమల భద్రతకు టిటిడి పెద్దపీట

**ఆధార్ వివరాలు తీసుకోమంటే విమర్శలా**

**భూమన వ్యాఖ్యలపై మండిపడ్డ భాను ప్రకాశ్**



**తిరుమల,ఆగస్ట్4(పద్మక్రాంతి):**

టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి వ్యాఖ్యలపై టీటీడీ బోర్డు సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి స్పందించారు. తిరుమలలో ఏదో జరిగిపోతుందని భూమన కరుణాకర్ రెడ్డి అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. సోమవారం తిరుమలలో భానుప్రకాష్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తిరుమలలో ఉగ్రదాడులు జరిగే అవకాశం ఉందని నిఘా వర్గాల హెచ్చరికలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. మూడంచెల భద్రతలో భాగంగా శ్రీవారి ఆలయం, భక్తులకు టీటీడీ భద్రత కల్పిస్తోందని భానుప్రకాష్ రెడ్డి ఉద్ఘాటించారు. భక్తుల భద్రత కోసమే మఠాలకు నోటీసులు ఇచ్చామని భానుప్రకాష్ రెడ్డి స్పష్టం చేశారు. స్వామి వారికి నిత్య కైంకర్యాలు చేస్తున్న మఠాలు, పీఠాధిపతులంటే టీటీడీకి చాలా గౌరవం ఉందని ఉద్ఘాటించారు. మఠాల్లోనూ భక్తుల ఆధార్ వివరాలు తీసుకొని వసతులు కల్పించాలని నోటీసులు ఇచ్చామని గుర్తుచేశారు. తిరుమలలో భద్రతను పటిష్టం చేయడంలో భాగంగా సీసీ కెమెరాలు ఏర్పాటు- చేయాలని సూచించామని పేర్కొన్నారు. వివరాలు తీసుకోవాలంటే.. హిందూధర్మం, మఠాలపై దాడి అని భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడతారా.. అని ప్రశ్నించారు. తిరుమలను రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చింది వైసీపీయేనని భానుప్రకాష్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదిలావుంటే ఏఐ టెక్నాలజీని వినియోగించి భక్తులకు సులభతరంగా దర్శనం కల్పించడం సాధ్యం కాదంటూ మాజీ సీఎస్ ఎల్వీ సుబ్రహ్మణ్యం చేసిన వ్యాఖ్యలను టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు ఖండించారు. టె-క్నాలజీపై అవగాహన లేకుండా ఎల్వీ సుబ్రహ్మణ్యం వ్యాఖ్యలు చేశారని విమర్శించారు. భక్తులకు సులభతరంగా దర్శనం కల్పించే అంశంపై అధ్యయనం చేసేందుకు గూగుల్, టీసీఎస్ సంస్థలు ముందుకు వచ్చాయని చెప్పుకొచ్చారు. ఈ సంస్థలు టీటీడీకి ఉచితంగా సేవలు అందిస్తున్నాయని బీఆర్ నాయుడు స్పష్టం చేశారు. దాతల సహాయంతో చేస్తున్న పనిని కూడా వృథా అనడాన్ని ఎల్వీ సుబ్రహ్మణ్యం విజ్ఞతికే వదిలేస్తున్నానని హితవు పలికారు. శ్రీవారి దర్శనం కోసం భక్తులు రోజుల తరబడి క్యూ లైనల్లో పడిగాపులు ఉండటం మంచిదా..? అని ప్రశ్నించారు. ప్రపంచం మొత్తం ఏఐ టెక్నాలజీని వినియోగస్తోందని గుర్తు చేశారు. భక్తుల ఇబ్బందులు తొలగించడానికే ఏఐ టెక్నాలజీని వినియోగించాలని టీటీడీ బోర్డు తీర్మానం చేసిందని..ఇందులో ఎలాంటి తప్పు లేదని నాయుడు పేర్కొన్నారు.

## మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ




**పద్మక్రాంతి ఆగస్టు 04 (రాజేంద్రనగర్, ప్రతినిధి):**

100 రోజుల ప్రణాళిక మార్పు అభివృద్ధికి మలుపు లో భాగంగా బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మొక్కలు, పండ్ల మొక్కలు ,ఉద్యానవన, పూల మొక్కలు 1వవ వార్డులోని వివిధ కాలనీలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు వార్డ్ ఆఫీసర్ మునిసిపల్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు హరీష్ గౌడ్ మాట్లాడుతూ.....ప్రతి ఒక్కరూ బాధ్యతగా ప్రతి ఇంటికి రెండు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఇంద్రానగర్ కాలనీ ప్రెసిడెంట్ లక్ష్మణ్ శివకుమార్ సాయి శ్రీనుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నాచురల్స్ సెలూన్ ప్రారంభించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.

**మహేశ్వరం, ఆగస్టు 4 (పద్మక్రాంతి ప్రతినిధి):**




మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని ఇమాంగూడలో నాచురల్స్ సెలూన్ ను మిర్యాలగూడ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి తో కలిసి మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాకారం వెంకట్ రాజ్ రెడ్డి, హరికిషన్ రెడ్డి, బంటు రమేష్, సామెల్ రాజ్, లక్ష్మయ్య, నాచురల్స్ సెలూన్ యాజమాన్యం, కుటుంబ సభ్యులు, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రీవెన్స్ డే ద్వారా తక్షణ న్యాయం.



**పద్మక్రాంతి, ఆగస్టు 4, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్ :**

ప్రజలకు పోలీసు సేవలు మరింత చేరువ కావాలన్నది మాకృషి అని మహబూబ్ నగర్ ఎస్పీ ఐపీఎస్. డి. జానకి తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలకు న్యాయం అందించే విశ్వసనీయ వేదికగా నిలుస్తోందన్నారు. గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన పౌరుల నుంచి 12 ఫిర్యాదులు స్వీకరించబడ్డాయని ఆమె తెలిపారు. ప్రతి ఫిర్యాదును సవివరంగా పరిశీలించి, సంబంధిత పోలీస్ అధికారులతో ప్రత్యక్షంగా ఫోన్ ద్వారా సంప్రదించి, బాధితులకు వేగవంతమైన, న్యాయబద్ధ పరిష్కారాలను సూచిస్తూ తగిన ఆదేశాలు జారీ చేశారు.

## కాళేశ్వరం అప్పులపై వడ్డీ తగ్గించే అంశం

- ప్రాజెక్టు పూర్తి చేస్తే పరిశీలిస్తామన్న కేంద్రం
- లోక్‌సభలో ఎంపి చామల ప్రశ్నకు సమాధానం

**న్యూఢిల్లీ,ఆగస్ట్4(పద్మక్రాంతి):**



కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేస్తే అప్పులపై వడ్డీ తగ్గించే అంశాన్ని పరిశీలిస్తామని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. రుణాల చెల్లింపు, రీ షెడ్యూల్ మార్పు చేస్తే ఆర్బీఐ నిబంధనల మేరకు కాళేశ్వరం ప్రాజెక్టు ఖాతా స్టాండర్డ్ నుంచి సబ్ స్టాండర్డ్‌కు డౌన్ గ్రేడ్ అవుతుందని కేంద్ర ఆర్థికశాఖ పేర్కొంది. తెలంగాణకు చెందిన కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అడిగిన ప్రశ్నకు లోక్‌సభలో కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు రుణాల పునర్ వ్యవస్థీకరణ చేయాలని తెలంగాణ ప్రభుత్వం నుంచి వినతులు వచ్చాయి. ప్రాజెక్టు స్పెషల్ పర్పస్ వెహికల్‌కు పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్, రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ రుణాలు ఇచ్చాయి. పీఎఫ్‌సీ, ఆర్ఈసీ లాంటి నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ సంస్థలు.. వివిధ మార్గాల్లో నిధులను సేకరిస్తాయి. వాటికయ్యే ఖర్చుల ఆధారంగా వడ్డీ రేట్లను నిర్ణయిస్తారు. ప్రాజెక్టు పూర్తయ్యే సమయాన్ని ఇప్పటికే డిసెంబర్ 2024కు ఆర్ఈసీ పొడిగించింది. ప్రా-జెక్టు పూర్తయిన తర్వాతే రుణాలపై వడ్డీ రేట్ల తగ్గింపును పరిశీలిస్తాం అని కేంద్ర ఆర్థికశాఖ పేర్కొంది.కాళేశ్వరం ప్రాజెక్టు రుణాల రిస్ట్రక్చర్‌కు తెలంగాణ ప్రభుత్వం నుంచి వినతులు వచ్చాయని కేంద్రమంత్రి పంకజ్ చౌదరి గుర్తుచేశారు.కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయ్యే సమయాన్ని ఇప్పటికే డిసెంబర్ 2024కు ఆర్ఈసీ పొడిగించిందని గుర్తుచేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయిన తర్వాత రుణాలపై వడ్డీ రేట్ల తగ్గింపు పరిశీలిస్తామని చెప్పుకొచ్చారు.

Printed, Published and Owned by Ganji. Venkatesh, Printed At Nandini Printers H.NO . 3-29, Mankhal Village, Tukkuguda Muncipalty, Maheswaram Mandal, Ranga Reddy District - Pin Code 501359 And Published From H.NO. 3-29, Mankhal Village, Tukkuguda Muncipalty, Maheswaram Mandal, Ranga Reddy District - Pin Code 501359 Telangana State. Editor Ganji Venkatesh
RNI NO: TELTEL /2022/85167, Phone NO 9705347284, Email ID:Padmakranthi2022@gmail.com.